
5 DOTS NETWORK

ప్రభాత కిరణమ్
PRGI REGD No.: TGTEL/26/A4986
సత్యానికి వారధి
మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 002 | శుక్రవారం | 26-06-2026 | పేజీలు : 06 | వెల: రూ.4/- www.prabhathakiranam.com
Medchal Malkajigiri | Volume : 01 | Issue : 002 | Friday | 26-06-2025 | Pages: 08 | Price : Rs.4/- Circulated to Telangana | Published from Medchal Malkajgiri

5 DOTS NETWORK



# ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం

- టాస్క్‌ఫోర్స్ అధికారులకు అభినందనలు
- సూత్రధారులను పట్టుకోవాలి: పవన్
- అసలు సూత్రధారులపై దృష్టి
- స్మగ్లింగ్ గణనీయంగా తగ్గింది
- ఆధ్యాత్మిక దీక్ష ప్రారంభం
- బాబాయ్‌తో అబ్బాయ్

ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో విశేషంగా కృషి చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. ప్రత్యేక ఆపరేషన్‌లో రూ.2 కోట్ల విలువైన 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడం ప్రశంసనీయమని అన్నారు. ఈ కేసులో నల్లాని నందకుమార్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకోవడం మంచి పురోగతిగా పేర్కొన్నారు. (వివరాలు 2లో..)

# స్థానిక ఎన్నికలే లక్ష్యం

**ప్రజల్లో ఉండాలని పిలుపు •**
**ఎన్నికలపై సీఎం ఫోకస్ •**

మరో మూడు నెలల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. కర్ణాటకలోని హోసపేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం ఆయన మాధవరం చేరుకుని పార్టీ పరిస్థితులు, ఎన్నికల వ్యూహంపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రాలయం టీడీపీ ఇన్‌ఛార్జ్ రాఘవేందర్‌రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

**ప్రజల్లోనే ఉండాలని సూచన**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. అధికారం ఉందనే భావనతో ప్రజలకు దూరమైతే పార్టీకి నష్టం తప్పదని హెచ్చరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే సేవాభావంతో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి నాయకుడు ప్రజలతో నేరుగా మమేకం కావాలని చెప్పారు.






# ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు

- నదుల అనుసంధానమే దేశ భవిష్యత్తు
- జల సంరక్షణే నిజమైన అభివృద్ధి
- గోదావరి–కావేరి అనుసంధానంపై పిలుపు
- తుంగభద్ర వేదికగా చంద్రబాబు కీలక సందేశం

**దేశ అభివృద్ధికి నదుల అనుసంధానం అత్యంత అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కర్ణాటకలోని తుంగభద్ర ఆనకట్ట వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన 33 గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గంగా, గోదావరి, కావేరి నదులను అనుసంధానం చేయడం తన కలల ప్రాజెక్టు అని చెప్పారు. దేశంలో నీటి వనరులను సమర్థంగా వినియోగించాలంటే జాతీయ స్థాయిలో నదుల అనుసంధానం తప్పనిసరి అని పేర్కొన్నారు. జల వనరుల పరిరక్షణతోనే భవిష్యత్తు తరాలకు భద్రత కల్పించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.**

**• తుంగభద్ర ప్రాజెక్టు రైతుల జీవనాధారం**

తుంగభద్ర ప్రాజెక్టు దాదాపు 70 ఏళ్ల చరిత్ర కలిగిన గొప్ప నిర్మాణమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు రాయలసీమలోని అనేక ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిందన్నారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల అభివృద్ధిలో తుంగభద్ర పాత్ర ఎంతో కీలకమని వివరించారు. ఈ నది లేకపోతే ఆ ప్రాంతాలు తీవ్ర నీటి సమస్యలను ఎదుర్కొనేవని చెప్పారు. తుంగభద్ర తల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని, రైతులందరికీ తన వందనాలు తెలియజేస్తున్నానని కన్నడలో ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు.

# రైతు ప్రయోజనాలే లక్ష్యం

» చారిత్రక ఘట్టానికి నాంది
» మూడు రాష్ట్రాల చారిత్రక నిర్ణయం
» 2024 ఘటన తర్వాత భారీ పునరుద్ధరణ

2024 ఆగస్టులో తుంగభద్ర ఆనకట్టలోని 19వ గేటు దెబ్బతినడం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఆనకట్ట భద్రతపై ప్రశ్నలు తలెత్తడంతో సమగ్ర పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు రెండేళ్లపాటు సాగిన పనుల అనంతరం మొత్తం 33 కొత్త గేట్లను విజయవంతంగా ఏర్పాటు చేశారు. ఇప్పుడు వాటి ప్రారంభంతో తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త జీవం లభించినట్లయిందని అధికారులు పేర్కొన్నారు. ఈ చర్య వల్ల సాగునీటి భద్రత పెరగడంతో పాటు మూడు రాష్ట్రాల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. (వివరాలు 2లో..)




# నైపుణ్యానికి కొత్త దిశ

**యూనివర్సిటీల్లో పారదర్శక నియామకాలు**

**అధికారులకు లోకేశ్ కీలక ఆదేశాలు**

రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీని అత్యంత పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలో ఉన్నత విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నియామక ప్రక్రియపై పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల కాగా, వాటికి 1,89,316 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వివరించారు. ప్రతి దరఖాస్తును డేటా ఆధారిత విధానంలో క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి పారదర్శకతతో నియామకాలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు.



# రిటైర్మెంట్‌కు నాలుగు రోజులు ముందు పోస్టింగ్

**ఐఏఎస్ శ్రీలక్ష్మి విషయంలో సర్కారు నిర్ణయం**

ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి వై. శ్రీలక్ష్మికి రిటైర్మెంట్‌కు కేవలం నాలుగు రోజుల ముందు పోస్టింగ్ లభించింది. ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న ఆమెను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాధారణ పరిపాలన శాఖలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా సంస్కరణల విభాగం బాధ్యతలను కూడా ఆమెకు అప్పగించింది. దాదాపు రెండేళ్లుగా ఎలాంటి పోస్టింగ్ లేకుండా ఉన్న శ్రీలక్ష్మికి చివరి దశలో కీలక బాధ్యతలు అప్పగించడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. (వివరాలు 2లో..)

# డ్వాక్రా మహిళలకు మోసం @ ₹ 6 వేల కోట్లు

- కూటమి ప్రభుత్వంపై జగన్ తీవ్ర ఆరోపణలు

టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన వడ్డీ రాయితీ హామీ అమలు కాకపోవడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. మహిళల చేతిలో నిధులు ఉంటే స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. (వివరాలు 2లో..)




# సేవ లక్ష్యంగా నిర్మాణం, జూలైలో పనులకు శ్రీకారం



**అమరావతిలో బసవతారకం ఆస్పత్రి బాలకృష్ణ ప్రకటన**

అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణ పనులు జూలై నెలలో ప్రారంభమవుతాయని హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని, పనులు వేగంగా ముందుకు సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**సినిమా ప్రారంభోత్సవంలో వెల్లడి**

బాలకృష్ణ నటిస్తున్న 112వ చిత్రం గురువారం అమరావతిలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇద్దరు మంత్రులు క్లాప్ కొట్టి, కెమెరా స్విచ్ ఆన్ చేసి చిత్రీకరణను ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన బాలకృష్ణ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. (వివరాలు 2లో..)





# ఓటు బ్యాంకుగా కాపులు..!?

- వైసీపీపై సోము వీర్రాజు విమర్శలు

రాష్ట్రంలో కాపు సామాజికవర్గానికి సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని బీజేపీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్రంగా విమర్శించారు. కాపు సామాజికవర్గాన్ని వైసీపీ కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తు చేసుకుంటోందని ఆరోపించారు. రాజకీయ అవసరాల కోసం మాత్రమే ఆ వర్గాన్ని వినియోగించుకోవడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందని అన్నారు.

# "నెహ్రూ లేకపోతే నువ్వు ఆఫ్ట్రాల్"..



- నెహ్రూ పేరు చెప్పే అర్హత నీకు లేదు
- అవినాష్‌పై పట్టాభి తీవ్ర విమర్శలు

వైసీపీ నేత దేవినేని అవినాష్‌పై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. టీడీపీ, అమరావతి గురించి దేవినేని నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, వాటిని మరచిపోయి ఇప్పుడు అవినాష్ మాట్లాడుతున్న తీరు ఆశ్చర్యకరమని అన్నారు. రాజకీయ వాస్తవాలను విస్మరించి టీడీపీపై విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. (వివరాలు 4లో..)

# అమరావతి అభివృద్ధికి ఊపు




- రూ.426 కోట్ల పనులకు గ్రీన్ సిగ్నల్
- ల్యాండ్ పూలింగ్ ప్లాట్లకు మౌలిక వసతులు
- ఉండవల్లి జోన్ - 11లో కీలక నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ఉండవల్లి జోన్-11 పరిధిలో ల్యాండ్ పూలింగ్ ప్లాట్ల కోసం ట్రంక్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం రూ.426.46 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టనుంది. అమరావతి ల్యాండ్ పూలింగ్ లేఅవుట్లను వేగంగా అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం వెల్లడించింది. (వివరాలు 2లో..)

# ఈపీఎఫ్ సేవలు బంద్

- ఖాతాదారులకు కీలక సూచన
- జూన్ 29 నుంచి సేవలకు విరామం



ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ, ఈపీఎఫ్‌వో కీలక ఆన్‌లైన్ సేవలను మూడు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 26 నుంచి జూన్ 28 వరకు సాంకేతిక వ్యవస్థ అప్‌గ్రేడ్, డేటాబేస్ సమీకరణ పనులు చేపట్టనున్నందున ఈ నిర్ణయం తీసుకుంది. జూన్ 29 నుంచి అన్ని సేవలు యథావిధిగా అందుబాటులోకి వస్తాయని ఈపీఎఫ్‌వో వెల్లడించింది. సేవల్లో తాత్కాలిక అంతరాయం కలగనున్నందున సభ్యులు ముందుగానే అవసరమైన పనులు పూర్తి చేసుకోవాలని సూచించింది.

**ఈ సేవలు అందుబాటులో ఉండవు**

ఈ మూడు రోజుల వ్యవధిలో ఈపీఎఫ్ ఉపసంహరణ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో సమర్పించే అవకాశం ఉండదు. పూర్తి సెటిల్‌మెంట్, పాక్షిక ఉపసంహరణ, పెన్షన్‌కు సంబంధించిన క్లెయిమ్‌లను కూడా నమోదు చేయలేరు. ఇప్పటికే సమర్పించిన క్లెయిమ్‌ల ప్రాసెసింగ్, వాటి స్థితిని తెలుసుకునే సేవలు కూడా తాత్కాలికంగా నిలిచిపోతాయి. యుమాంగ్ యాప్ ద్వారా అందించే ఈపీఎఫ్ సేవలపై కూడా ప్రభావం పడనుంది. (వివరాలు 3లో..)




# సాయికృష్ణ కేసుపై కొత్త డ్రామా

- అసలు స్టోరీ ఇంకా మొదలుకాలా!
- వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ

సాయికృష్ణ లాకప్ డెత్ ఘటన ప్రభుత్వ హత్యేనని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. ఈ ఘటన వెనుక అనేక కీలక విషయాలు దాగి ఉన్నాయని చెప్పారు. పూర్తి నిజాలు బయటకు రావాలంటే ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం ఈ కేసులో నిజాలను దాచిపెట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.

# రైతు ప్రయోజనాలే లక్ష్యం

- చారిత్రక ఘట్టానికి నాంది
- మూడు రాష్ట్రాల చారిత్రక నిర్ణయం
- 2024 ఘటన తర్వాత భారీ పునరుద్ధరణ



2024 ఆగస్టులో తుంగభద్ర ఆనకట్టలోని 19వ గేటు దెబ్బతినడం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఆనకట్ట భద్రతపై ప్రశ్నలు తలెత్తడంతో సమగ్ర పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు రెండేళ్లపాటు సాగిన పనుల అనంతరం మొత్తం 33 కొత్త గేట్లను విజయవంతంగా ఏర్పాటు చేశారు. ఇప్పుడు వాటి ప్రారంభంతో తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త జీవం లభించినట్లయిందని అధికారులు పేర్కొన్నారు. ఈ చర్య వల్ల సాగునీటి భద్రత పెరగడంతో పాటు మూడు రాష్ట్రాల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

### మూడు రాష్ట్రాలది ఒకటే మాట

తుంగభద్ర జలాల వినియోగం, రైతుల ప్రయోజనాల పరిరక్షణ విషయంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు చారిత్రక ఏకాభిప్రాయానికి వచ్చాయని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ప్రకటించారు. కర్ణాటకలోని విజయనగర జిల్లా హోసపేట సమీపంలో తుంగభద్ర ఆనకట్టకు కొత్తగా ఏర్పాటు చేసిన 33 స్పిల్‌వే గేట్లను ప్రారంభించిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ పాల్గొన్నారు. మూడు రాష్ట్రాల సమన్వయం దేశంలో అంతర్రాష్ట్ర జల సహకారానికి కొత్త దిశ చూపుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

### రైతుల సమస్యలపై విస్తృత చర్చ

తుంగభద్ర పరివాహక ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మూడు రాష్ట్రాలు విస్తృతంగా చర్చించాయని డి.కె. శివకుమార్ తెలిపారు. నవలి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రతిపాదనపై రైతులు వ్యక్తం చేసిన ఆందోళనలను పరిశీలించినట్లు చెప్పారు. ఆనకట్టలో పేరుకుపోయిన మట్టిని తొలగించి నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరంపై కూడా చర్చ జరిగిందన్నారు. నీటి సంరక్షణ, సాగునీటి పంపిణీ మెరుగుపడేలా సమిష్టి చర్యలు చేపట్టాలని నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు.

### నీటి హక్కుల పరిరక్షణకు కట్టుబాటు

తుంగభద్ర జలాలను పంచుకునే మూడు రాష్ట్రాలు కలిసి ముందుకు రావడం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నీటి హక్కులను పరిరక్షిస్తూ రైతులకు దీర్ఘకాలిక భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. సాగునీటి సమస్యలకు పరస్పర సహకారంతో పరిష్కారం కనుగొనే దిశగా చర్చలు సాగాయని వివరించారు. రాష్ట్రాల మధ్య సమన్వయం బలపడితే భవిష్యత్తులో జల వివాదాలు తగ్గే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

# ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం

- టాస్క్‌ఫోర్స్ అధికారులకు అభినందనలు
- సూత్రధారులను పట్టుకోవాలి: డిప్యూటీ సీఎం పవన్



ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో విశేషంగా కృషి చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. ప్రత్యేక ఆపరేషన్‌లో రూ.2 కోట్ల విలువైన 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడం ప్రశంసనీయమని అన్నారు. ఈ కేసులో నల్లాని నందకుమార్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకోవడం మంచి పురోగతిగా పేర్కొన్నారు.

### అసలు సూత్రధారులపై దృష్టి

కేసులో పట్టుబడిన వ్యక్తులతోనే దర్యాప్తు ముగించకుండా అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ సంపద పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర సమన్వయంతో స్మగ్లింగ్ ముఠాలపై నిరంతర నిఘా కొనసాగించాలని చెప్పారు.

### స్మగ్లింగ్ గణనీయంగా తగ్గింది

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎర్రచందనం అక్రమ రవాణా దాదాపు 70 శాతం వరకు తగ్గిందని పవన్ కల్యాణ్ తెలిపారు. అక్రమ రవాణా కేసుల్లో 90 శాతానికి పైగా నిందితులకు శిక్షలు పడుతున్నాయని వెల్లడించారు. రాష్ట్ర సంపదగా భావించే ఎర్రచందనాన్ని పరిరక్షించేందుకు మరింత కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అక్రమ రవాణాపై కఠిన వైఖరితో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

### ఆధ్యాత్మిక దీక్ష ప్రారంభం

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వార్షిక ఆధ్యాత్మిక దీక్షను ప్రారంభించారు. ప్రతి ఏడాది నాలుగు నెలలపాటు ఈ దీక్షను ఆచరిస్తున్న పవన్ కల్యాణ్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక అర్చనలు చేశారు.

### బాబాయ్‌తో అబ్బాయ్

ఈరోజు సాయంత్రం రామ్ చరణ్ , మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిశారు. ఈ సాయంత్రం అమరావతిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ కార్యక్రమానికి హాజరుకావడానికి మంగళగిరి విచ్చిన, రామ్ చరణ్ తేజ్ జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చి పవన్ కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

# రిటైర్మెంట్‌కు నాలుగు రోజులు ముందు పోస్టింగ్

- ఐఏఎస్ శ్రీలక్ష్మి విషయంలో సర్కారు నిర్ణయం



ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి వై. శ్రీలక్ష్మికి రిటైర్మెంట్‌కు కేవలం నాలుగు రోజుల ముందు పోస్టింగ్ లభించింది. ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న ఆమెను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాధారణ పరిపాలన శాఖలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా సంస్కరణల విభాగం బాధ్యతలను కూడా ఆమెకు అప్పగించింది. దాదాపు రెండేళ్లుగా ఎలాంటి పోస్టింగ్ లేకుండా ఉన్న శ్రీలక్ష్మికి చివరి దశలో కీలక బాధ్యతలు అప్పగించడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### పరిపాలనలో సుదీర్ఘ ప్రయాణం

1988 బ్యాచ్‌కు చెందిన శ్రీలక్ష్మి అత్యంత చిన్న వయస్సులోనే ఐఏఎస్‌కు ఎంపికైన అధికారుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి పలు కీలక శాఖల్లో సేవలందించారు. రాష్ట్ర విభజన తర్వాత తొలుత తెలంగాణ కేడర్‌లో కొనసాగిన ఆమె, అనంతరం ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు మారారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పరిపాలన శాఖలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రభుత్వ మార్పు తర్వాత మాత్రం చాలా కాలం పోస్టింగ్ లేకుండానే కొనసాగారు.

### కెరీర్‌ను వెంటాడిన వివాదాలు

శ్రీలక్ష్మి సర్వీసులో ఓబుళాపురం మైనింగ్ కంపెనీ గనుల లీజు కేసు కీలక మలుపుగా మారింది. ఆ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ దర్యాప్తు సంస్థ నమోదు చేసిన కేసుల్లో నిందితురాలిగా పేరు చేరింది. దర్యాప్తు సమయంలో ఆమె అరెస్టై కొంతకాలం న్యాయ నిర్బంధంలో కూడా ఉన్నారు. అనంతరం బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ కేసుకు సంబంధించిన న్యాయపరమైన విచారణ ఇంకా కొనసాగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో తనపై ఉన్న కేసు నుంచి తొలగించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఆ నిర్ణయంతో కేసు విచారణ కొనసాగుతోంది.

### గుణపాఠంగా మారిన ఘటన

రిటైర్మెంట్‌కు కొద్ది రోజుల ముందు పోస్టింగ్ రావడం శ్రీలక్ష్మి కెరీర్‌లో ప్రత్యేక పరిణామంగా నిలిచింది. ఒకప్పుడు ఉన్నత స్థాయి పరిపాలనా బాధ్యతలు నిర్వహించిన అధికారి చివరి దశలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడం అధికార వర్గాల్లో చర్చకు దారితీసింది. అధికార హోదాతో పాటు ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజా సేవలో పారదర్శకత, నిబంధనల పట్ల కట్టుబాటు, జవాబుదారీతనం ఎంత ముఖ్యమో ఈ పరిణామం మరోసారి గుర్తు చేస్తోందని పలువురు పరిపాలనా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు

## నదుల అనుసంధానమే దేశ భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి..)



తుంగభద్ర ఆనకట్టకు చెందిన మొత్తం 33 గేట్లను కేవలం ఆరు నెలల్లో పునరుద్ధరించడం గొప్ప విజయమని చంద్రబాబు అన్నారు. ఈ పనిలో పాల్గొన్న ఇంజినీర్లు, అధికారులు, కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు. ఆనకట్ట భద్రతను బలోపేతం చేయడం వల్ల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ప్రాజెక్టుల నిర్వహణను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో భారీ నష్టం జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఆధునిక సాంకేతికతతో చేపట్టిన ఈ పునరుద్ధరణ జలవనరుల నిర్వహణలో ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

### ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు

నీరు ఉన్న చోటే నాగరికత అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు అన్నారు. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాల వంటివని, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. జలవనరులను సమర్థంగా వినియోగిస్తేనే రైతు సంక్షేమం సాధ్యమవుతుందని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో కరవు పరిస్థితులు ఏర్పడుతున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి నీటి చుక్కను ఆదా చేయాల్సిన అవసరం ఉందన్నారు. నీటి నిర్వహణలో రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు.

### గోదావరి–కావేరి అనుసంధానంపై పిలుపు

గోదావరి, కావేరి నదుల అనుసంధానాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలని చంద్రబాబు కోరారు. కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌కు నదుల అనుసంధానంలో అనుభవం ఉందని ప్రశంసించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. దేశవ్యాప్తంగా నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం నదుల అనుసంధానంతోనే సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. గంగా, గోదావరి, కావేరి నదులు అనుసంధానమైతే దేశ వ్యవసాయం మరింత బలపడుతుందని, భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

### మూడు రాష్ట్రాల చారిత్రక నిర్ణయం

కర్ణాటక సీఎం డి.కె. శివకుమార్ మాట్లాడుతూ కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ సమక్షంలో తీసుకున్న నిర్ణయం చారిత్రకమని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు చెప్పారు. తాను, చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కలిసి జలవనరుల విషయంలో కొత్త చరిత్ర సృష్టిస్తామని ప్రకటించారు. పరస్పర సమన్వయంతో పనిచేస్తూ మూడు రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. తుంగభద్ర వేదికగా చేసిన ఈ సందేశం భవిష్యత్తులో అంతర్రాష్ట్ర జల సహకారానికి కొత్త దిశ చూపుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రేయసి మాట్లాడలేదని మనస్తాపం

### కర్నూలులో యువకుడి బలవన్మరణం

కర్నూలు జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గోనెగొండ్ల మండలం ఆల్వాల గ్రామానికి చెందిన గాడిబండ బోయజు (24) కర్నూలు నగరంలోని అద్దె ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కొంతకాలంగా స్నేహితురాలు ఫోన్‌లో మాట్లాడకపోవడంతో అతడు తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలిసింది. అయితే మరణానికి ఇదే కారణమా లేక ఇతర అంశాలున్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక, కాల్ రికార్డులు, ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితుల వాంగ్మూలాలు కూడా సేకరిస్తున్నారు.

# పాస్‌పోర్టు ఫీజుల పెంపు

wపాస్‌పోర్టు సేవల ఫీజులను కేంద్ర ప్రభుత్వం పెంచింది. కొత్త రుసుములు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. 36 పేజీల సాధారణ పాస్‌పోర్టు లేదా రీఇష్యూకు ఫీజు రూ.1,500 నుంచి రూ.2,500కు పెరిగింది. తత్కాల్ సేవకు రూ.5,000 చెల్లించాల్సి ఉంటుంది. 60 పేజీల పాస్‌పోర్టు ఫీజు రూ.3,500గా నిర్ణయించారు. పాస్‌పోర్టు పోయిన సందర్భంలో డూప్లికేట్ కోసం అధిక రుసుము వసూలు చేయనున్నారు. మైనర్ల పాస్‌పోర్టు ఫీజుల్లో కూడా మార్పులు చేశారు.

# డ్వాక్రా మహిళలకు మోసం@ ₹ 6 వేల కోట్లు

- కూటమి ప్రభుత్వంపై జగన్ తీవ్ర ఆరోపణలు

టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన వడ్డీ రాయితీ హామీ అమలు కాకపోవడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. మహిళల చేతిలో నిధులు ఉంటే స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు.

### వడ్డీ రాయితీ అమలు కాలేదన్న విమర్శ

టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో స్వయం సహాయక సంఘాల రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని ప్రకటించిందని జగన్ గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కొత్త పరిమితి అమలు చేయకపోవడమే కాకుండా ప్రస్తుతం అమల్లో ఉన్న వడ్డీ రాయితీ పథకానికే నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. గత రెండేళ్లలో ఈ పథకానికి ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని అన్నారు.

### మహిళలకు రూ.6 వేల కోట్ల నష్టం

ప్రతి స్వయం సహాయక సంఘంపై సగటున రూ.6 లక్షల రుణభారం ఉందని జగన్ వివరించారు. ఎన్నికల హామీ ప్రకారం వడ్డీ రాయితీ అమలు చేసి ఉంటే ఏటా సుమారు రూ.3 వేల కోట్లు మహిళలకు ప్రయోజనం చేకూరేదని చెప్పారు. రెండేళ్లలో కలిపి దాదాపు రూ.6 వేల కోట్ల మేర లబ్ధి మహిళలకు అందకుండా పోయిందని ఆరోపించారు. ఈ పరిస్థితి మహిళల ఆర్థిక స్వావలంబనపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు.

### రుణాల వృద్ధి తగ్గిందన్న ఆరోపణ

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ గణనీయంగా పెరిగిందని జగన్ పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా సంఘాలకు రూ.49,696 కోట్ల రుణాలు అందాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024-25లో ఆ మొత్తం రూ.41,623 కోట్లకు తగ్గిందని చెప్పారు. 2025-26లో మరింత తగ్గి రూ.41,105 కోట్లకు చేరిందని వివరించారు. రుణాల వృద్ధి తగ్గిపోవడంతో మహిళల పెట్టుబడులు, ఆదాయ అవకాశాలు కూడా క్షీణించాయని అన్నారు.

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

డ్వాక్రా మహిళలకు ఆర్థిక మద్దతు తగ్గడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోందని జగన్ ఆరోపించారు. రుణాల లభ్యత తగ్గితే చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు మందగిస్తాయని చెప్పారు. మహిళల ఆదాయం తగ్గితే కుటుంబాల ఖర్చులు కూడా తగ్గిపోతాయని పేర్కొన్నారు. 2025-26లో రాష్ట్ర ప్రభుత్వ పన్నుల ఆదాయ వృద్ధి మైనస్ 3.22 శాతంగా నమోదవడం కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న మందగమనానికి సంకేతమని వ్యాఖ్యానించారు. ఎన్నికల హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి మహిళలకు తగిన ఆర్థిక మద్దతు అందించాలని జగన్ డిమాండ్ చేశారు.



### వైఎస్సార్‌సీపీ హయాంలో మద్దతు

తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ రూపంలో రూ.4,969 కోట్లు అందించామని జగన్ తెలిపారు. ఆసరా, చేయూత వంటి పథకాల ద్వారా కూడా మహిళలకు భారీ స్థాయిలో ఆర్థిక సహాయం చేశామని చెప్పారు. ఆ కార్యక్రమాల వల్ల మహిళలు స్వయం ఉపాధి రంగంలో నిలదొక్కుకునే అవకాశం లభించిందని వివరించారు. మహిళల ఆదాయం పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం, పెట్టుబడులు కూడా పెరిగాయని అన్నారు.

# అమరావతి అభివృద్ధికి ఊపు

- రూ.426 కోట్ల పనులకు గ్రీన్ సిగ్నల్
- ల్యాండ్ పూలింగ్ ప్లాట్లకు మౌలిక వసతులు
- ఉండవల్లి జోన్–11లో కీలక నిర్ణయం



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ఉండవల్లి జోన్-11 పరిధిలో ల్యాండ్ పూలింగ్ ప్లాట్ల కోసం ట్రంక్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొత్తం రూ.426.46 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టనుంది. అమరావతి ల్యాండ్ పూలింగ్ లేఅవుట్లను వేగంగా అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం వెల్లడించింది.

### రోడ్లు నుంచి సెవరేజ్ వరకు పనులు

ప్యాకేజీ-38 కింద చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో రోడ్ల నిర్మాణం, డ్రైన్లు, నీటి సరఫరా వ్యవస్థ, సెవరేజ్ నెట్‌వర్క్ పనులు చేపట్టనున్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థ, ఐసీటీ యుటిలిటీ డక్టులు, రీయూజ్ వాటర్ లైన్ నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారు. మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు, రహదారుల వెంట మొక్కల పెంపకం కార్యక్రమాలు కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా అమలు కానున్నాయి. దీంతో ల్యాండ్ పూలింగ్ ప్లాట్లలో ఆధునిక మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి.

### ఎన్‌సీసీ లిమిటెడ్‌కు పనుల కేటాయింపు

ఈ ప్రాజెక్టుకు ఎల్-1 బిడ్డర్‌గా ఎంపికైన ఎన్‌సీసీ లిమిటెడ్‌కు పనులు అప్పగించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అంచనా వ్యయం రూ.409.78 కోట్లు కాగా, 4.07 శాతం అధిక బిడ్‌ను ప్రభుత్వం ఆమోదించింది. నిర్మాణ పనుల నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ ఈ కాంట్రాక్టుకు రెండేళ్ల డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌ను కూడా నిర్దేశించింది.

### ప్రభుత్వ ఉత్తర్వులతో వేగం

ఈ ప్రాజెక్టుకు సంబంధించి జూన్ 19న జరిగిన ఏపీసీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో తీర్మానానికి ఆమోదం లభించింది. అనంతరం ప్రభుత్వం జీఓ ఆర్టీ నెం.777 జారీ చేస్తూ అధికారిక ఉత్తర్వులు విడుదల చేసింది. పనుల అవార్డు జారీ చేసే అధికారాన్ని ఏడీసీఎల్ సీఎండీకి అప్పగించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను ఏపీసీఆర్‌డీఏ సమకూర్చనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉండవల్లి ప్రాంతంలో సమగ్ర మౌలిక సదుపాయాల కల్పనతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు మరింత వేగం పుంజుకుంటాయని అధికారులు భావిస్తున్నారు.

# సేవ లక్ష్యంగా నిర్మాణం, జూలైలో పనులకు శ్రీకారం

- అమరావతిలో బసవతారకం ఆస్పత్రి బాలకృష్ణ ప్రకటన

అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణ పనులు జూలై నెలలో ప్రారంభమవుతాయని హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం ఆస్పత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ వెల్లడించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే నిర్మాణానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని, పనులు వేగంగా ముందుకు సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### సినిమా ప్రారంభోత్సవంలో వెల్లడి

బాలకృష్ణ నటిస్తున్న 112వ చిత్రం గురువారం అమరావతిలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇద్దరు మంత్రులు క్లాప్ కొట్టి, కెమెరా స్విచ్ ఆన్ చేసి చిత్రీకరణను ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన బాలకృష్ణ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

### మెరుగైన వైద్య సేవలు... 2028లో తొలి దశ

బసవతారకం ఆస్పత్రి తొలి దశ నిర్మాణ పనులు 2028 నాటికి పూర్తవుతాయని బాలకృష్ణ తెలిపారు. ఆస్పత్రి నిర్మాణం కోసం కార్మికులు పగలు, రాత్రి శ్రమిస్తున్నారని చెప్పారు. వర్షాకాలం కారణంగా పనుల్లో స్వల్ప జాప్యం జరిగే అవకాశం ఉన్నప్పటికీ నిర్ణయించిన లక్ష్యాన్ని చేరుకునేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. బసవతారకం ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే అమరావతి ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని బాలకృష్ణ అన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సతో పాటు ఇతర ప్రత్యేక వైద్య సేవలను కూడా అందించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ ఆస్పత్రిని నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఇది రాష్ట్రానికి ప్రముఖ వైద్య కేంద్రంగా మారుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.



# సాయికృష్ణ కస్టడీ మృతి కేసు

- న్యాయ విచారణ కోరిన తల్లి
- సిట్ కస్టడీ పిటిషన్ దాఖలు

పోలీసు కస్టడీలో మృతి చెందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న గాదే సాయికృష్ణ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సాయికృష్ణ తల్లి జి. విజయలక్ష్మి కోర్టును ఆశ్రయిస్తూ న్యాయ విచారణ జరిపించాలని పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడిని అక్రమంగా నిర్బంధించారని, కస్టడీలో చిత్రహింసలకు గురి చేసి హత్య చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో ఆధారాలను కూడా దాచిపెట్టేందుకు ప్రయత్నించారని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ఎస్.వి.వి. నాగరాజుపై తల్లి తీవ్ర ఆరోపణలు చేశారు. అక్రమ నిర్బంధం, కస్టడీ హింస, హత్య, ఆధారాల మాయం వంటి అంశాలపై స్వతంత్ర న్యాయ విచారణ చేపట్టాలని కోర్టును కోరారు. కేసులో పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే న్యాయమూర్తి పర్యవేక్షణలో విచారణ జరగాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.

### జూన్ 29కు విచారణ వాయిదా

సాయికృష్ణ తల్లి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన కోర్టు విచారణను ఈ నెల 29కు వాయిదా వేసింది. తదుపరి విచారణలో ఇరు పక్షాల వాదనలు విననున్నట్లు తెలిపింది. ఈ కేసు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతో కోర్టు నిర్ణయంపై అందరి దృష్టి నెలకొంది. మరోవైపు ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం నిందితుడు సీఐ నాగరాజును కస్టడీకి ఇవ్వాలని కోరుతూ కోర్టులో ప్రత్యేక పిటిషన్ దాఖలు చేసింది. కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు సేకరించేందుకు కస్టడీ అవసరమని సిట్ పేర్కొంది. ఈ పిటిషన్‌పై విచారణను కోర్టు జూన్ 30కు వాయిదా వేసింది. తల్లి కోరిన న్యాయ విచారణ పిటిషన్, సిట్ కస్టడీ అభ్యర్థనపై కోర్టు తీసుకునే నిర్ణయం కేసు దర్యాప్తులో కీలకంగా మారే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.



# నా శరీరం.. నా హక్కు

## అతని చూపు... అతని హక్కు

- స్వేచ్ఛకు హద్దులు ఎక్కడ?
- సునీత వ్యాఖ్యలపై దుమారం
- సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ
- ఇంటర్వ్యూతో మొదలైన వివాదం

**సమాజంలో మహిళల స్వేచ్ఛ, సమానత్వం, భద్రత అంశాలపై చర్చలు ఎప్పటికప్పుడు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పుడు ప్రముఖ గాయని సునీత చేసిన వ్యాఖ్యలు మరోసారి ఈ అంశాలను తెరపైకి తీసుకొచ్చాయి. "నా శరీరం నా హక్కు. అలాగే అతని చూపు అతని హక్కు" అనే ఆమె వ్యాఖ్య సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. కొందరు ఆమె అభిప్రాయాన్ని సమర్థిస్తుండగా, మరికొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో నేటి యువత ఆలోచన ధోరణి, మహిళల స్వేచ్ఛ, సమాజ బాధ్యతలపై మరోసారి పెద్ద చర్చ మొదలైంది.**

### స్వేచ్ఛ అంటే దుస్తులు మాత్రమే కాదు

ఒక ఇంటర్వ్యూలో సునీత మాట్లాడుతూ నేటి కాలంలో స్త్రీవాదాన్ని కొందరు తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. సిగరెట్ తాగడం, ఎలాంటి దుస్తులు ధరించినా అదే స్వేచ్ఛగా భావించడం సరైన నిర్వచనం కాదన్నారు. మహిళ అభిప్రాయానికి పురుషుడి అభిప్రాయంతో సమాన విలువ లభించడం, గౌరవం దక్కడం, అవకాశాల్లో సమానత్వం ఉండటమే నిజమైన స్త్రీవాదమని ఆమె పేర్కొన్నారు. తన అభిప్రాయం పాత తరం ఆలోచనలా అనిపించినా చెప్పాల్సిన బాధ్యతగా భావించానని వివరించారు.

### వివాదానికి కారణమైన ఒక్క మాట

"నా శరీరం నా హక్కు" అనే నినాదానికి స్పందిస్తూ "అతని చూపు కూడా అతని హక్కే" అని సునీత వ్యాఖ్యానించడం పెద్ద వివాదానికి కారణమైంది. తాను మహిళల భద్రత దృష్టిలో పెట్టుకుని మాట్లాడానని, ఇతరుల ఆలోచనలను ఒక్కరోజులో మార్చడం కంటే మన భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పానని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే ఈ వ్యాఖ్యలను చాలామంది భిన్నంగా అర్థం చేసుకున్నారు. మహిళల శారీరక స్వాతంత్ర్యం, సమ్మతి హక్కు వంటి కీలక అంశాలను ఈ వ్యాఖ్యలు తగ్గించి చూపుతున్నాయని విమర్శించారు.

### యువతలో రెండు భిన్న అభిప్రాయాలు

సోషల్ మీడియాలో ఈ అంశంపై రెండు వర్గాల అభిప్రాయాలు స్పష్టంగా కనిపించాయి. ఒక వర్గం సమాజంలో ఇంకా మహిళలపై నేరాలు జరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తత అవసరమేనని సునీత అభిప్రాయాన్ని సమర్థించింది. మరో వర్గం మాత్రం మహిళ ఎలా దుస్తులు ధరించినా, ఎలా జీవించినా వేధింపులకు గురికాకుండా ఉండే సమాజాన్ని నిర్మించడమే అసలు లక్ష్యమని వాదించింది. బాధ్యత మహిళలపై కాకుండా మహిళలను గౌరవించే సంస్కృతిపై ఉండాలని స్పష్టం చేసింది.

### సమాజం మారితేనే నిజమైన స్వేచ్ఛ

నేటి యువతలో స్వేచ్ఛపై విభిన్న అభిప్రాయాలు కనిపిస్తున్నాయి. కొందరికి స్వేచ్ఛ అంటే వ్యక్తిగత ఎంపికలను గౌరవించడం. మరికొందరికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా అవసరమనే భావన ఉంది. అయితే ఒక విషయంలో మాత్రం చాలామంది ఏకీభవిస్తున్నారు. మహిళల భద్రత, గౌరవం, సమాన అవకాశాలు, పరస్పర గౌరవం ఉన్న సమాజమే నిజమైన ప్రగతికి నిదర్శనం. వ్యక్తిగత అభిప్రాయాలు భిన్నంగా ఉన్నా, మహిళల హక్కులు, భద్రత, గౌరవం కాపాడే వాతావరణం ఏర్పడటమే అందరి లక్ష్యంగా ఉండాలని ఈ తాజా చర్చ మరోసారి గుర్తు చేసింది.



# భారత్‌పై అమెజాన్ ఫోకస్

- మోదీతో ఆండీ జస్సీ భేటీ
- 48 బిలియన్ డాలర్లకు ఊతం
- డిజిటల్ రంగంలో భారీ పెట్టుబడులు



ప్రపంచ ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో భారీ పెట్టుబడులకు శ్రీకారం చుట్టింది. న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అమెజాన్ సీఈఓ ఆండీ జస్సీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 2026 నుంచి 2030 వరకు భారతదేశంలో మొత్తం 48 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ఈ నిర్ణయానికి ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ పెట్టుబడులు భారత ఆర్థికాభివృద్ధికి కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఏఐ, క్లౌడ్ రంగాలకు ప్రాధాన్యం

మొత్తం పెట్టుబడిలో దాదాపు 13 బిలియన్ డాలర్లను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ మౌలిక వసతుల అభివృద్ధికి కేటాయించనున్నారు. దీని ద్వారా ముంబై, హైదరాబాద్‌లోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ల సామర్థ్యాన్ని విస్తరించనున్నారు. అత్యాధునిక ఏఐ చిప్స్, సురక్షితమైన క్లౌడ్ సేవలు స్టార్టప్‌లు, ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ కంపెనీలకు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. దీంతో దేశంలో డిజిటల్ ఆవిష్కరణలకు కొత్త ఊపు లభించనుంది.

### వికసిత భారత్ లక్ష్యానికి మద్దతు

ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించిన 'వికసిత భారత్' లక్ష్యం తమకు స్ఫూర్తినిచ్చిందని ఆండీ జస్సీ తెలిపారు. గత పదేళ్లలో భారతీయ వినియోగదారుల నుంచి అమెజాన్‌కు విశేష ఆదరణ లభించిందని చెప్పారు. భారత్ దీర్ఘకాలిక అభివృద్ధిలో అమెజాన్ విశ్వసనీయ భాగస్వామిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలో డిజిటల్ మౌలిక వసతులను బలోపేతం చేయడంలో తమ సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

### ఉపాధి, చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహం

అమెజాన్ ఇప్పటికే భారత్‌లో 12 మిలియన్ల చిన్న వ్యాపారాలను డిజిటల్ వేదికపైకి తీసుకువచ్చింది. అలాగే సుమారు 2.8 మిలియన్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పించింది. రాబోయే కాలంలో ఈ సంఖ్యను 3.8 మిలియన్లకు పెంచాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. చిన్న వ్యాపారాల అభివృద్ధి, ఎగుమతుల పెరుగుదలకు ఈ పెట్టుబడులు ఉపయోగపడనున్నాయి. గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు కూడా డిజిటల్ మార్కెట్ అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

### విద్యార్థులకు ఏఐ శిక్షణ

భారత్‌లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో సుమారు 4 మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. భవిష్యత్ ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించడమే దీని ఉద్దేశం. భారీ పెట్టుబడులు, సాంకేతిక విస్తరణ, ఉపాధి అవకాశాలు, డిజిటల్ విద్య కలయికతో భారత్ ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మరింత బలమైన స్థానాన్ని సంపాదించే దిశగా ఈ నిర్ణయం కీలక అడుగుగా నిలవనుంది.



# గతాన్ని పాఠంగా తీసుకుంటాం

- గులాబీ శ్రేణులకు కేటీఆర్ భరోసా
- మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్న ధీమా

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు భరోసా కల్పించేలా కీలక వ్యాఖ్యలు చేశారు. చేవెళ్ల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గతంలో జరిగిన చిన్నపాటి పొరపాట్లను పాఠాలుగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నిర్మాణం, రాష్ట్ర అభివృద్ధిపై ఎక్కువ దృష్టి పెట్టిన సమయంలో పార్టీ కార్యకర్తలపై ఆశించిన స్థాయిలో శ్రద్ధ చూపలేకపోయామని అంగీకరించారు. తెలంగాణ ఉద్యమంలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు రాబోయే రోజుల్లో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### ప్రతి కార్యకర్తకు గుర్తింపు కార్డు

పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేస్తామని కేటీఆర్ ప్రకటించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కార్డులు కలిగిన కార్యకర్తలకు ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు వ్యవస్థలో తగిన గౌరవం లభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కష్టకాలంలో పార్టీని వదలకుండా నిలిచిన కార్యకర్తలను ఐదేళ్లపాటు ఆదుకునే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. అధికారంలో లేకపోయినా సమావేశాలకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరుకావడం పార్టీ బలానికి నిదర్శనమని పేర్కొన్నారు.

### రియల్ ఎస్టేట్ పరిస్థితిపై విమర్శలు

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు భిన్నంగా పాలన సాగుతోందని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో షాబాద్, చందన్‌వెల్లి ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పడటంతో భూముల విలువ గణనీయంగా పెరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం భూముల ధరలు తగ్గినా కొనుగోలుదారులు ముందుకు రావడం లేదని అన్నారు. దీనివల్ల రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని వ్యాఖ్యానించారు.

### కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసం

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లగల నాయకుడు కేసీఆర్ మాత్రమేనని కేటీఆర్ అన్నారు. ప్రజలు మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులంతా ఇప్పటి నుంచే కష్టపడి పనిచేస్తే భవిష్యత్తులో విజయాన్ని అందుకోవచ్చని చెప్పారు. క్రమశిక్షణ, అంకితభావంతో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

### ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు

ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని కేటీఆర్ సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పోరాడాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. రాబోయే ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని పార్టీని అన్ని స్థాయిల్లో మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణుల ఐక్యత, ప్రజల మద్దతుతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.



# అధికారం పోయిందనే అక్కసు

- అందుకే అడ్డగోలుగా మాట్లాడుతున్నారు
- బీఆర్ఎస్ విమర్శలకు పీసీసీ చీఫ్ కౌంటర్

బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ నాయకులు ఘాటుగా స్పందించారు. అధికారం కోల్పోయిన తర్వాత ప్రజా తీర్పును అంగీకరించకుండా ప్రభుత్వం మీద నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇప్పటికే తమ తీర్పును ఇచ్చారని, ప్రతిపక్షంగా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని సూచించారు. వాస్తవాలను పక్కనబెట్టి ప్రభుత్వంపై విమర్శలు చేయడం వల్ల ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

### గిరిజన సంక్షేమంపై కాంగ్రెస్ ఫోకస్

గిరిజనుల సామాజిక, రాజకీయ సాధికారతకు కాంగ్రెస్ పార్టీనే బలమైన పునాది వేసిందని నాయకులు తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాల వల్లే ఎస్టీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరిగిందని గుర్తు చేశారు. లంబాడీలు, ఎరుకల, యానాది వంటి గిరిజన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

### సామాజిక న్యాయానికి ప్రాధాన్యం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ సిద్ధాంతమని నేతలు తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వెల్లడించారు.

### పెట్టుబడులు, అభివృద్ధిపై వివరణ

రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతమైందని నాయకులు తెలిపారు. ఇప్పటివరకు లక్షా డెబ్బై ఎనిమిది వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ద్వారా మరింత పెట్టుబడులను ఆకర్షించే ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక వసతుల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.

### ప్రజల మద్దతుపై ధీమా

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజల విశ్వాసంతోనే ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కే మద్దతు ఇస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనే మూడు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని, వాటి ఆధారంగానే మరోసారి ప్రజల తీర్పు కోరనున్నట్లు వెల్లడించారు.

# సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్

## రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు విమర్శలు



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సిద్దిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ గతంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రోజులను గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో కాళేశ్వరం, మల్లన్నసాగర్ ప్రాజెక్టులు నిర్మించడంతో సిద్దిపేటలో ప్రతి ఇంటికీ తాగునీరు అందుతోందని చెప్పారు. ఒకప్పుడు వారానికి ఒక్కసారి మాత్రమే నీళ్లు వచ్చేవని, ఇప్పుడు నిరంతర నీటి సరఫరా సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ మార్పు బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన ప్రాజెక్టుల ఫలితమేనని అన్నారు.

### విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని హరీశ్‌రావు తెలిపారు. ప్రత్యేక జిల్లా హోదాతో పాటు మెడికల్, నర్సింగ్, బిఫార్మసీ, డైట్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పారు. పశువైద్య విద్యకు సంబంధించిన కోర్సులను కూడా తీసుకొచ్చామని గుర్తు చేశారు. సిద్దిపేటకు రైల్వే సౌకర్యాన్ని అందించడంతో పాటు రెండు రింగ్ రోడ్లు నిర్మించామని అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆలయం, ధ్యాన మందిరం అభివృద్ధి, సిమెంట్ రోడ్ల నిర్మాణం వంటి అనేక పనులు పూర్తయ్యాయని వివరించారు.

### సిద్దిపేటకు అన్యాయం జరిగిందని ఆరోపణ

సిద్దిపేటకు మంజూరైన పశువైద్య కళాశాలను ప్రస్తుత ప్రభుత్వం కొడంగల్‌కు తరలించిందని హరీశ్‌రావు ఆరోపించారు. సగం వరకు పూర్తైన భవనాన్ని నిలిపివేయడం వల్ల స్థానిక విద్యార్థులు నష్టపోయారని అన్నారు. కోమటి చెరువు అభివృద్ధి, శిల్పారామం నిర్మాణం, రంగనాయకసాగర్ పర్యాటక ప్రాజెక్టుల పనులు కూడా ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకాలు కలిగించడం వల్ల సిద్దిపేట ప్రజలు నష్టపోతున్నారని పేర్కొన్నారు.

### కాంగ్రెస్ పాలనపై విమర్శలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త సంక్షేమ కార్యక్రమాల కంటే వివాదాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగాల హామీలు కూడా అమలు కాలేదని అన్నారు. నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. ప్రజల సంక్షేమం కంటే ఇతర అంశాలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

### పార్టీ శ్రేణులకు పిలుపు

ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసేది బీఆర్ఎస్ పార్టీనే అని హరీశ్‌రావు అన్నారు. అన్ని పండుగలు, ప్రజా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై ఉంటారని చెప్పారు. పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# ఎంత మాట.. ఎంత మాట

- బహుభార్యత్వ వ్యాఖ్యలతో కలకలం
- శాసనసభలో ట్రిపుల్ తలాక్ దుమారం
- సమర్థించిన ఎన్సీపీ ఎమ్మెల్యే సనా మాలిక్

మహారాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ఎన్సీపీ, అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యే సనా మాలిక్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద దుమారానికి దారితీశాయి. మహిళలు, కుటుంబ వ్యవహారాలు, విడాకుల అంశాలపై జరిగిన చర్చలో ఆమె బహుభార్యత్వంపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇస్లాంలో బహుభార్యత్వానికి అనుమతి ఉందని, అది ముస్లిం వ్యక్తిగత చట్టంలో భాగమని ఆమె పేర్కొన్నారు. ఈ అంశాన్ని ముస్లింలకే పరిమితం చేసి చూడడం సరికాదని కూడా వ్యాఖ్యానించారు.

### ఖురాన్‌ను ప్రస్తావించిన సనా మాలిక్

సనా మాలిక్ మాట్లాడుతూ బహుభార్యత్వానికి సంబంధించిన ప్రస్తావన ఖురాన్‌లో ఉందని చెప్పారు. ఒకటి కంటే ఎక్కువ వివాహాలు ముస్లింలలో మాత్రమే జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. ఇతర మతాలకు చెందిన కొందరు కూడా అలాంటి సంబంధాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. చట్టాలపై చర్చ జరిగేటప్పుడు ఒక మతాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సమంజసం కాదని ఆమె అభిప్రాయపడ్డారు.

### పాకిస్థాన్ ప్రస్తావనతో పెరిగిన వివాదం

తన ప్రసంగంలో సనా మాలిక్ పాకిస్థాన్‌ను కూడా ప్రస్తావించారు. ఖురాన్‌లో పేర్కొన్న నిబంధనలను అనుసరించి పాకిస్థాన్ కొన్ని చట్టాలను అమలు చేస్తే, అదే విషయాన్ని ఇక్కడ కూడా పరిశీలించవచ్చని వ్యాఖ్యానించారు. అయితే భారత ముస్లింలకు పాకిస్థాన్ ఆదర్శం కాదని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌ను ఉదాహరణగా కాకుండా ఖురాన్‌ను మాత్రమే ప్రామాణికంగా చూడాలని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలే రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమయ్యాయి.

### ట్రిపుల్ తలాక్ అంశంపై స్పందన

ట్రిపుల్ తలాక్ రద్దు విషయాన్ని కూడా సనా మాలిక్ ప్రస్తావించారు. తమ మతంలో లేని అంశం తొలగించబడితే దానిని వ్యతిరేకించలేదని చెప్పారు. మతపరమైన బోధనలకు అనుగుణంగా ఉన్న అంశాలను మాత్రమే చర్చించాలన్నది తన ఉద్దేశమని వివరించారు. ఆమె వ్యాఖ్యలు బయటకు వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో విస్తృత చర్చ సాగింది.

### వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే

వివాదం ముదరడంతో సనా మాలిక్ తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. తన మాటలను సందర్భం నుంచి వేరుచేసి ప్రచారం చేశారని అన్నారు. సభలో మరో ఎమ్మెల్యే పాకిస్థాన్ చట్టాలను ప్రస్తావించడంతో తాను స్పందించానని చెప్పారు. భారత ముస్లింలకు మార్గదర్శకం పాకిస్థాన్ కాదని, మత గ్రంథమైన ఖురాన్ మాత్రమే ప్రామాణికమని చెప్పడమే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కొత్తగా ఏమీ చేయలేదని, ఇప్పటికే ఖురాన్‌లో ఉన్న నిబంధనలనే అమలు చేస్తోందని వివరించారు.

### శివసేన నుంచి ఘాటు విమర్శలు

సనా మాలిక్ వ్యాఖ్యలను శివసేన... ఏక్‌నాథ్ షిండే వర్గం తీవ్రంగా తప్పుబట్టింది. ముస్లిం మహిళల హక్కులను రక్షించేందుకు ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసిన తర్వాత బహుభార్యత్వాన్ని సమర్థించడం వెనుకబడిన ఆలోచన అని విమర్శించింది. వివాహం, విడాకులు, వారసత్వం వంటి అంశాల్లో సమానత్వం అవసరమని పేర్కొంటూ ఏకరీతి పౌర స్మృతికి మద్దతు ప్రకటించింది. మహిళల గౌరవాన్ని కాపాడే సంస్కరణలను వ్యతిరేకించడం ఓటు బ్యాంకు రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించింది. ఈ పరిణామాలతో మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి వ్యక్తిగత చట్టాలు, మహిళల హక్కులు, ఏకరీతి పౌర స్మృతి అంశాలపై చర్చ మరింత వేడెక్కింది.

# ఈపీఎఫ్ సేవలు బంద్

- ఖాతాదారులకు కీలక సూచన
- జూన్ 29 నుంచి సేవలకు విరామం


ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ, ఈపీఎఫ్‌వో కీలక ఆన్‌లైన్ సేవలను మూడు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 26 నుంచి జూన్ 28 వరకు సాంకేతిక వ్యవస్థ అప్‌గ్రేడ్, డేటాబేస్ సమీకరణ పనులు చేపట్టనున్నందున ఈ నిర్ణయం తీసుకుంది. జూన్ 29 నుంచి అన్ని సేవలు యథావిధిగా అందుబాటులోకి వస్తాయని ఈపీఎఫ్‌వో వెల్లడించింది. సేవల్లో తాత్కాలిక అంతరాయం కలగనున్నందున సభ్యులు ముందుగానే అవసరమైన పనులు పూర్తి చేసుకోవాలని సూచించింది.

### ఈ సేవలు అందుబాటులో ఉండవు

ఈ మూడు రోజుల వ్యవధిలో ఈపీఎఫ్ ఉపసంహరణ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో సమర్పించే అవకాశం ఉండదు. పూర్తి సెటిల్‌మెంట్, పాక్షిక ఉపసంహరణ, పెన్షన్‌కు సంబంధించిన క్లెయిమ్‌లను కూడా నమోదు చేయలేరు. ఇప్పటికే సమర్పించిన క్లెయిమ్‌ల ప్రాసెసింగ్, వాటి స్థితిని తెలుసుకునే సేవలు కూడా తాత్కాలికంగా నిలిచిపోతాయి. యుమాంగ్ యాప్ ద్వారా అందించే ఈపీఎఫ్ సేవలపై కూడా ప్రభావం పడనుంది.

### పెండింగ్ క్లెయిమ్‌లు రద్దు కావు

సాంకేతిక పనుల కారణంగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు రద్దు కావని ఈపీఎఫ్‌వో స్పష్టం చేసింది. అప్‌గ్రేడ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వాటిని తిరిగి ప్రాసెస్ చేస్తామని తెలిపింది. అత్యవసరంగా క్లెయిమ్‌లు దాఖలు చేయాల్సిన సభ్యులు ముందుగానే వాటిని పూర్తి చేయాలని సూచించింది. లేదంటే జూన్ 29 తర్వాత మాత్రమే కొత్త దరఖాస్తులు స్వీకరించబడతాయి.



### ప్రత్యామ్నాయ సేవలు కొనసాగుతాయి

ఆన్‌లైన్ క్లెయిమ్ సేవలు నిలిచిపోయినా కొన్ని ప్రత్యామ్నాయ సేవలు అందుబాటులో ఉంటాయని ఈపీఎఫ్‌వో తెలిపింది. ఎస్ఎంఎస్ సేవలు, మిస్డ్ కాల్ సౌకర్యం, వాట్సాప్ సహాయం, హెల్ప్‌లైన్ ద్వారా అవసరమైన సమాచారం పొందవచ్చని పేర్కొంది. సభ్యులు సహాయం కోసం 14470 హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చని వెల్లడించింది.

### డిజిటల్ ఆధునీకరణలో భాగమే

ఈ సాంకేతిక మార్పులు డిజిటల్ ఆధునీకరణ కార్యక్రమంలో భాగమని ఈపీఎఫ్‌వో తెలిపింది. క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌ను మరింత వేగవంతం చేయడం, భద్రతను పెంచడం, సభ్యులకు మెరుగైన సేవలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించింది. కొత్త వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తర్వాత సేవలు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని ఈపీఎఫ్‌వో ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఢిల్లీ రాజకీయాల్లో ఉత్కంఠ

- **కేంద్ర కేబినెట్‌లో మార్పులపై సంకేతాలు**
- **రాష్ట్రపతితో అమిత్ షా భేటీతో ఊహాగానాలు జోరు**



కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలవడం దేశ రాజకీయాల్లో ఆసక్తిని పెంచింది. రెండు రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ కూడా రాష్ట్రపతితో సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. వరుసగా జరిగిన ఈ భేటీలతో కేంద్ర మంత్రివర్గ విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ త్వరలో జరిగే అవకాశాలపై ఢిల్లీ రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందే కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది.

### మంత్రుల పనితీరుపై సమీక్ష

భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు కేవలం ఖాళీల భర్తీకే పరిమితం కాకుండా కేంద్ర మంత్రుల పనితీరు, ప్రాంతీయ సమతుల్యత, జాతీయ ప్రజాస్వామ్య కూటమి రాజకీయ అవసరాలను కూడా సమీక్షిస్తున్నట్లు సమాచారం. మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని రాష్ట్రాలకు అవకాశం కల్పించడం, ఎన్నికలు ఎదుర్కోనున్న రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ సంస్థాగత మార్పులతో పాటు ప్రభుత్వంలో కూడా సమన్వయ మార్పులు ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఖాళీల భర్తీపై కసరత్తు

రాజ్యసభ పదవీకాలం ముగియడంతో కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ పదవి నుంచి వైదొలిగారు. రవ్‌నీత్ సింగ్ బిట్టు రాజ్యసభ సభ్యత్వం కూడా ముగియడంతో మరో ఖాళీ ఏర్పడింది. మరోవైపు కొందరు కేంద్ర మంత్రులకు రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో వారు మంత్రి పదవులను వీడే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బీజేపీ అమలు చేస్తున్న 'ఒక వ్యక్తికి ఒకే పదవి' విధానానికి అనుగుణంగా ఈ మార్పులు చోటుచేసుకునే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ఎన్నికల సమీకరణాలకు ప్రాధాన్యం

ఉత్తరప్రదేశ్, పంజాబ్ సహా రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మంత్రివర్గంలో కొత్త సామాజిక, ప్రాంతీయ సమీకరణాలకు అవకాశం కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలకు కూడా ప్రాతినిధ్యం పెరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో శివసేన, జనతాదళ్ యునైటెడ్ వంటి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు అదనపు మంత్రి పదవుల కోసం తమ డిమాండ్లను ముందుకు తెస్తున్నట్లు తెలుస్తోంది.

### పార్లమెంట్ సమావేశాలకు ముందే నిర్ణయం?

జులై 20 తర్వాత పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అంతకుముందే కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణ పూర్తయ్యే అవకాశాలపై ఊహాగానాలు మరింత బలపడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. దీంతో ఈసారి జరిగే మార్పులు గణనీయంగా ఉండే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం, పార్టీ సంస్థాగత నిర్మాణంలో సమతుల్యత సాధించడంతో పాటు భవిష్యత్ ఎన్నికలకు అనుగుణంగా బలమైన బృందాన్ని సిద్ధం చేయడమే ఈ కసరత్తు ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# నైపుణ్యానికి కొత్త దిశ

- **యూనివర్సిటీల్లో పారదర్శక నియామకాలు**
- **అధికారులకు లోకేశ్ కీలక ఆదేశాలు**



రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టుల భర్తీని అత్యంత పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలో ఉన్నత విద్య, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నియామక ప్రక్రియపై పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల కాగా, వాటికి 1,89,316 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వివరించారు. ప్రతి దరఖాస్తును డేటా ఆధారిత విధానంలో క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి పారదర్శకతతో నియామకాలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు.

### ఎంపిక ప్రక్రియలో నాణ్యతకు ప్రాధాన్యం

యూనివర్సిటీ స్థాయిలో జరిగే నియామకాలకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని లోకేశ్ సూచించారు. ఎంపిక కమిటీలు నిష్పాక్షికంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నియామక ప్రక్రియను ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉన్నత విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

### స్కిల్ యూనివర్సిటీలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీల విధివిధానాలపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు రూపొందించే విధంగా చట్టం సిద్ధం చేయాలని సూచించారు. పరిశ్రమల భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. దేశానికి ఆదర్శంగా నిలిచే స్కిల్ యూనివర్సిటీ వ్యవస్థను రూపొందించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### జులైలో 'నైపుణ్యం' పోర్టల్ ప్రారంభం

నిరుద్యోగ యువత కోసం రూపొందిస్తున్న నైపుణ్యం పోర్టల్‌ను జులై నెలలో ప్రారంభించేందుకు చర్యలు వేగవంతం చేయాలని లోకేశ్ ఆదేశించారు. ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్న ప్రతి అభ్యర్థికి ఆన్‌లైన్ స్కిల్ కార్డు అందజేయనున్నట్లు తెలిపారు. స్టీల్, షిప్‌బిల్డింగ్, పెట్రోకెమికల్, రెన్యువబుల్ ఎనర్జీ, ఫార్మా, ఆక్వా, శ్రీసిటీ వంటి రంగాల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ ఐటీఐల్లో ఏఐ ల్యాబ్‌ల ఏర్పాటు కూడా వేగవంతం చేయాలని చెప్పారు.

### ఉద్యోగాల కల్పనపై ఫోకస్

విదేశీ ఉద్యోగ అవకాశాలపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. వచ్చే నెలలో ఓంక్యాప్ ద్వారా 146 మందికి విదేశీ ఉద్యోగాలు కల్పించనున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా ఇప్పటివరకు 1,30,422 మందికి ఉద్యోగాలు లభించినట్లు వెల్లడించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళాలు నిర్వహించాలని, జిల్లా స్థాయిలో ప్లేస్‌మెంట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు.

# ఇన్ ఫ్రంట్ ఎవరికో క్రొకోడైల్ ఫెస్టివల్?



మండు వేసవి భగభగలు కాస్త తగ్గుముఖం పడుతున్నప్పటికీ.. తెలంగాణ రాజకీయం మాత్రం సెగలు కక్కుతూనే ఉంది.. నేతల సవాళ్లు ప్రతిసవాళ్లతో టీరాజకీయం కాక రేపుతోంది.. నిన్న మొన్నటి వరకు హీటెక్కించిన పొలిమేర రాజకీయ సవాళ్లు.. ప్రతిసవాళ్లు.. రూటు మారి ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారాయి.. నిన్న మొన్నటి వరకు తెలంగాణ రాజకీయాలను హీటెక్కించిన మెట్రో మంటలు.. ఇప్పుడు సరికొత్త చర్చకు ఆజ్యం పోస్తున్నాయి.. .. కొద్ది రోజులుగా సీఎం రేవంత్ వర్సెస్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిగా మాటల యుద్ధం సాగింది.. హైదరాబాద్ మెట్రోకు కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు టీ పాలిటిక్స్‌ను ఒక్కసారిగా హీటెక్కించాయి.. తెలంగాణ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు రాష్ట్రానికి చేసిందేమీ లేదంటూ.. వాళ్లని పొలిమేర కూడా దాటనివ్వమంటూ.. సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు.. అదే రేంజ్‌లో కౌంటరిచ్చారు కిషన్ రెడ్డి.. తెలంగాణలో తనను అడ్డుకునే మొనగాడే లేడంటూ ఆన్సరిచ్చారు.. అక్కడ నుంచి ఇరువురు నేతల మధ్య ఓ రేంజ్‌లో ఆరోపణలు, ప్రత్యారోపణలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో తెలంగాణ రాజకీయాలు భగ్గుమన్నాయి.. కేసీఆర్ చెబుతున్నట్లు కిషన్ రెడ్డి ఆడుతున్నారని రేవంత్ అంటే.. సీఎం పదవి ఎక్కడ పోతుందో అన్న భయంతో రేవంత్ అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారంటూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రతివిమర్శ చేశారు.. అక్కడ నుంచి ఇరు పార్టీల మధ్య నడిచిన లెటర్స్ వార్.. రాజకీయ యుద్ధాన్ని మరింతగా రాజేసింది.. మెట్రో విస్తరణ కోసం కేంద్ర మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తే.. ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు.. రాహుల్‌తో సమావేశం ఏర్పాటు చేయాలంటూ టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు లేఖ రాశారు.. ఇలా వాడీవేడిగా సాగుతున్న తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా కీలక మలుపు తిరిగింది.. హైదరాబాద్ మెట్రో తొలి దశ స్వాధీనం, రెండో దశ మెట్రో విస్తరణకు సంబంధించి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిసి చర్చలు జరపడానికి మార్గం సుగమం చేశారు కిషన్ రెడ్డి.. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖట్టర్ నివాసంలో ఈ అంశంపై చర్చించారు.. ఈ చర్చలు సఫలం కూడా అయ్యాయి.. ఎల్ అండ్ టీ సంస్థ వద్ద నుంచి హైదరాబాద్ మెట్రోను స్వాధీనం చేసుకోవడంతోపాటు సెకండ్ ఫేజ్ విస్తరణకు కూడా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. హైదరాబాద్ మెట్రో ఫేజ్ I వాల్యుయేషన్, ఫేజ్ I స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ, మెట్రో ఫేజ్ II విస్తరణకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్రమంత్రులు, సీఎం ఏకాభిప్రాయానికి వచ్చారు. కన్సల్టెంట్‌గా ఎస్బీఐ క్యాప్స్‌ను ఎంపిక చేశారు.. ఆ వెంటనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎక్స్ వేదికగా ట్వీట్ కూడా చేశారు.. రాష్ట్ర అభివృద్ధికి తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టత ఇచ్చారు..

అయితే.. అసలు కథ ఇప్పుడు ఇక్కడే మొదలైంది.. సీఎం రేవంత్ లేఖల సవాల్‌ను స్వీకరించిన కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేశారు.. ఈ క్రమంలోనే హైదరాబాద్ మెట్రో స్వాధీనానికి కేంద్రం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మరి ఇప్పుడు బీజేపీ నేతలు లేఖలు రాసి డిమాండ్ చేసినట్లుగా.. సీఎం రేవంత్ కాంగ్రెస్ నేతలను రాహుల్ దగ్గరకు తీసుకువెళ్తారా..? తీసుకువెళ్లగలరా..? అన్న ఆసక్తికర చర్చ ఒకటి పొలిటికల్ సర్కిల్‌లో నడుస్తోంది.. రేవంత్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ బీఆర్ఎస్, బీజేపీ తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.. పనిలో పనిగా కాంగ్రెస్ పార్టీలో సహజంగా ఉండే లుకలుకలను సైతం ప్రతిపక్షాలు టార్గెట్ చేశాయి.. ఆ మధ్య కాలంలో రేవంత్, రాహుల్ మధ్య దూరం పెరిగిందన్న వార్తలు రావడం, కాంగ్రెస్ అధిష్టానం సీఎం అభ్యర్థిని మార్చరే ఆలోచనలో ఉందన్న ఊహాగానాలు వినిపించడం వీటన్నింటినీ తమకు అనుకూలంగా మార్చుకొని విమర్శలు ఎక్కుపెడుతున్నాయి.. వీలుచిక్కినప్పుడల్లా కేటీఆర్... రేవంత్‌ను ఈ విషయాలపై టార్గెట్ చేస్తూ ఉంటారు.. అందులో భాగంగానే రేవంత్ రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం అంటూ.. చేసిన కామెంట్.. హాట్ టాపిక్‌గా మారింది.. అటు.. బీజేపీ సైతం కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తోంది.. ఇందులో భాగంగానే సీఎం రేవంత్ కిషన్ రెడ్డిని టార్గెట్ చేయగానే.. టీబీజేపీ చీఫ్ రాహుల్ వద్దకు తీసుకువెళ్లాలంటూ రివర్స్‌లో టార్గెట్ చేశారు.. దీంతో.. మరి కిషన్ రెడ్డి రేవంత్‌ను కేంద్ర మంత్రుల వద్దకు తీసుకు వెళ్లారు కదా..? ఇప్పుడు సీఎం రేవంత్... బీజేపీ నేతలను రాహుల్ వద్దకు తీసుకువెళ్తారా.. అన్న ఆసక్తికర ప్రశ్నలు వినిపిస్తున్నాయి.. అయితే.. తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ సీఎం అయినప్పటికీ.. కాంగ్రెస్ లాంటి పార్టీలో అదేమీ అంత ఈజీ కాదు అన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.. నిజానికి.. రాజకీయాల్లో కొన్ని సంఘటనలు సాధారణంగా కనిపిస్తాయి.. కానీ.. వాటి వెనుక దాగి ఉన్న సందేశం, గూడార్థం అసాధారణంగా ఉంటుంది.. నిశితంగా గమనిస్తే.. సీఎం రేవంత్‌ను కేంద్ర మంత్రుల వద్దకు తీసుకువెళ్లిన కిషన్ రెడ్డి చర్య కూడా అలాంటిదే అని అర్థం చేసుకోవచ్చు.. సాధారణంగా చూస్తే అది కేవలం ఒక రాజకీయ సమావేశం కావొచ్చు.. కానీ అది ఇండైరెక్ట్‌గా ఇచ్చిన ఒక రాజకీయ ప్రకటన.. రాష్ట్రానికి ఏమీ చేయడం లేదంటూ తనను విలన్ చేయాలనుకున్న సీఎం రేవంత్‌ను.. తానే దగ్గరుండి సమావేశానికి తీసుకెళ్లి.. ఆ సమావేశాన్ని విజయవంతం చేసి.. ప్రజల దృష్టిలో తనకు ఎక్కువ మార్కులు పడేలా చేసుకోగలిగారు..

ఇదే సమయంలో ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ వైపు అందరి చూపు పడింది.. ఇప్పుడు అసలు ప్రశ్న రాహుల్ గురించో.. రాహుల్ గాంధీని కలవడం గురించో కాదు.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్నప్పటికీ.. పార్టీలోని సీనియర్ నేతలకు సైతం ఢిల్లీలో అధిష్టానంతో ఆ వెసులుబాటు ఉందా అన్నదే అసలు ప్రశ్నగా మారింది.. కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఎక్కువ అని చెప్పుకుంటారు కానీ.. అది చేతల్లో అంతగా కనిపించదనేది రాజకీయ పరిశీలకుల మాటల్లో తరచుగా వినిపించే విమర్శ.. ఒక జాతీయ పార్టీ బలపడాలంటే జిల్లా నాయకుడికి కూడా ఢిల్లీ కనిపించాలి.. ఒక ఎమ్మెల్యేకి కూడా తన మాట జాతీయ నాయకత్వం వరకు చేరుతుందనే నమ్మకం ఉండాలి.. ఒక కార్యకర్తకు కూడా తాను పార్టీ నిర్మాణంలో భాగమనే నమ్మకం కలగాలి.. కానీ.. రేవంత్‌కే ఇటీవల రాహుల్ కలవడానికి అవకాశం దక్కడం లేదన్న గుసగుసల నేపథ్యంలో.. మధ్యలో ఉన్న రాజకీయ ఫిల్లర్లను దాటుకొని... తన ఇమేజ్‌ను కాపాడుకోవడం కోసం.. బీజేపీ నేతలను రేవంత్ రాహుల్ వద్దకు తీసుకువెళ్లగలరా అన్నది అనుమానమే అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.. అలా కాని పక్షంలో బీజేపీ నేతల నుంచి విమర్శలు, వెక్కిరింతలూ ఎదుర్కోవాల్సి రావచ్చు.. మరి వీటిని రేవంత్ అండ్ కో ఎలా ఎదుర్కొంటారన్నదీ ఆసక్తికరమే... మొత్తానికి ఏది ఏమైనా ఇన్ ఫ్రంట్ క్రొకోడైల్ ఫెస్టివల్‌గా తెలంగాణ రాజకీయాలు మాత్రం మంచి పొలిటికల్ థ్రిల్లర్‌ని అందిస్తున్నాయి.. చూడాలి మరి.. మున్ముందు ఈ పొలిటికల్ రేసులో గెలిచేదెవరో..? నిలిచేదెవరో..? ఓడేదెవరో..?

– ఎన్.బి.పట్నాయక్

# స్థానిక ఎన్నికలే లక్ష్యం

- **ప్రజల్లో ఉండాలని పిలుపు**
- **ఎన్నికలపై సీఎం ఫోకస్**



మరో మూడు నెలల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం మాధవరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. కర్ణాటకలోని హోసపేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం ఆయన మాధవరం చేరుకుని పార్టీ పరిస్థితులు, ఎన్నికల వ్యూహంపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రాలయం టీడీపీ ఇన్‌ఛార్జ్ రాఘవేందర్‌రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

### ప్రజల్లోనే ఉండాలని సూచన

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. అధికారం ఉందనే భావనతో ప్రజలకు దూరమైతే పార్టీకి నష్టం తప్పదని హెచ్చరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే సేవాభావంతో పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి నాయకుడు ప్రజలతో నేరుగా మమేకం కావాలని చెప్పారు.

### గెలుపే పనితీరుకు కొలమానం

స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన నాయకులను తాను అక్కున చేర్చుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. గెలుపు కోసం శ్రమించని వారిని మాత్రం పక్కన పెడతానని హెచ్చరించారు. కార్యకర్తలు సైనికుల్లా క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.

### అసమ్మతికి తావు లేకూడదు

మంత్రాలయం నియోజకవర్గంలో పార్టీ నాయకుల మధ్య ఎలాంటి విభేదాలు ఉండకూడదని చంద్రబాబు స్పష్టం చేశారు. అందరూ ఒక్కతాటిపైకి వచ్చి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. అంతర్గత విభేదాలు పార్టీకి నష్టాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. సమన్వయంతో పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పార్టీ బలోపేతమే ప్రతి నాయకుడి లక్ష్యంగా ఉండాలని చెప్పారు.

### 2029 లక్ష్యంగా ముందడుగు

2029 ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సాధించే విజయం భవిష్యత్తు రాజకీయాలకు బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. మంత్రాలయం ప్రాంతంలో కొందరు రాజకీయంగా ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే పార్టీ బలం అని, అదే ఆయుధంగా తీసుకుని ప్రజల ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# 'నెహ్రూ లేకపోతే నువ్వు ఆఫ్ట్రాల్'

- **నెహ్రూ పేరు చెప్పే అర్హత నీకు లేదు**
- **అవినాష్‌పై పట్టాభి తీవ్ర విమర్శలు**



వైసీపీ నేత దేవినేని అవినాష్‌పై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. టీడీపీ, అమరావతి గురించి దేవినేని నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, వాటిని మరచిపోయి ఇప్పుడు అవినాష్ మాట్లాడుతున్న తీరు ఆశ్చర్యకరమని అన్నారు. రాజకీయ వాస్తవాలను విస్మరించి టీడీపీపై విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

### "నెహ్రూ పేరు వల్లే గుర్తింపు"

దేవినేని నెహ్రూ రాజకీయ వారసత్వం వల్లే అవినాష్‌కు గుర్తింపు వచ్చిందని పట్టాభి వ్యాఖ్యానించారు. నెహ్రూ లేకపోతే రాజకీయంగా అవినాష్‌కు ప్రత్యేక గుర్తింపు ఉండేదే కాదని అన్నారు. నెహ్రూ జీవితాంతం తెలుగుదేశం పార్టీతో అనుబంధం కొనసాగించారని గుర్తు చేశారు. చివరి వరకు పసుపు జెండాతోనే ప్రజల మధ్య నిలిచిన నాయకుడి పేరు చెప్పుకుని ఇప్పుడు అదే పార్టీపై విమర్శలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు.

### పార్టీలు మార్చిందెవరు?

దేవినేని అవినాష్ ఇప్పటికే పలుమార్లు పార్టీలు మార్చారని పట్టాభి ఆరోపించారు. అధికారం ఉన్న చోటుకే వెళ్లే రాజకీయ ధోరణి అవినాష్‌దేనని విమర్శించారు. వైసీపీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కూడా మరో పార్టీకి వెళ్లేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో ఆ అవకాశం దక్కలేదని వ్యాఖ్యానించారు. పార్టీ మారడం తమ రాజకీయ సంస్కృతి కాదని, టీడీపీ సిద్ధాంతాలతోనే ముందుకు సాగుతున్నామని చెప్పారు.

### చంద్రబాబు చేసిన సాయం గుర్తు లేదా?

దేవినేని కుటుంబానికి కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు అండగా నిలిచారని పట్టాభి గుర్తు చేశారు. దేవినేని నెహ్రూ పార్థివదేహాన్ని చంద్రబాబు స్వయంగా భుజాన మోసిన విషయాన్ని ప్రస్తావించారు. అలాంటి నాయకుడిపై ఇప్పుడు అవినాష్ విమర్శలు చేయడం కృతజ్ఞత లేకపోవడమేనని అన్నారు. తెలుగు యువత అధ్యక్షుడిగా అవకాశం కల్పించడం నుంచి గుడివాడలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టే వరకు టీడీపీ ఎంతో ప్రోత్సహించిందని చెప్పారు.

### నెహ్రూ ఆశయాలకు విరుద్ధమని వ్యాఖ్య

"తెలుగుదేశం పార్టీ నా సొంత ఇల్లు" అని దేవినేని నెహ్రూ గతంలో చెప్పిన మాటలను పట్టాభి మరోసారి గుర్తు చేశారు. అలాంటి నాయకుడి కుమారుడిగా చెప్పుకుంటూ టీడీపీ కార్యాలయంపై దాడికి వెళ్లడం, అమరావతి రైతులను విమర్శించిన పార్టీలో చేరడం నెహ్రూ ఆశయాలకు విరుద్ధమని అన్నారు. ఇకపై చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాజకీయంగా గట్టి సమాధానం ఇస్తామని హెచ్చరించారు. బుడమేరు మట్టి మాఫియా వెనుక వైసీపీ నేతల పాత్రపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పట్టాభి పేర్కొన్నారు.

## సాయికృష్ణ కేసుపై కొత్త డ్రామా

- **అసలు స్టోరీ ఇంకా మొదలుకాలా!**
- **వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ**



సాయికృష్ణ లాకప్ డెత్ ఘటన ప్రభుత్వ హత్యేనని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. ఈ ఘటన వెనుక అనేక కీలక విషయాలు దాగి ఉన్నాయని చెప్పారు. పూర్తి నిజాలు బయటకు రావాలంటే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం ఈ కేసులో నిజాలను దాచిపెట్టేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.

### కులం ప్రస్తావించడం సరికాదన్న వ్యాఖ్య

సాయికృష్ణ లాకప్ డెత్ ఘటనకు కులాన్ని ఆపాదిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడడం బాధ్యతారాహిత్యమని అమర్‌నాథ్ అన్నారు. వ్యవస్థలను కాపాడాల్సిన ప్రభుత్వం అసలు అంశాన్ని పక్కనపెట్టి కుల రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తర్వాతే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని ఆరోపించారు. అంతకు ముందు ఈ వ్యవహారాన్ని గుట్టుచప్పుడు కాకుండా ముగించే ప్రయత్నం జరిగిందని పేర్కొన్నారు.

### ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని విమర్శ

సాయికృష్ణకు క్రిమినల్ నేపథ్యం ఉందంటూ ప్రచారం చేయడం సరైంది కాదని అమర్‌నాథ్ అన్నారు. తప్పు చేసిన వారిని శిక్షించేందుకు న్యాయవ్యవస్థ ఉందని, పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం అంగీకారయోగ్యం కాదన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిపై ఆలస్యంగా చర్యలు తీసుకున్నారని విమర్శించారు. పెద్ద అధికారులను తప్పించేందుకు ప్రభుత్వం డ్రామా చేస్తోందని ఆరోపించారు. సాయికృష్ణ కేసుపై ఇంకా చాలా విషయాలు బయటకు రావాల్సి ఉందని, రెండో దశలో మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వ్యాఖ్యానించారు.

### సీసీటీవీ ఫుటేజ్‌పై ప్రశ్నలు

కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీ ఫుటేజ్ అందుబాటులో లేదని చెప్పడం ఆశ్చర్యకరమని అమర్‌నాథ్ అన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన కెమెరాల రికార్డులు లేకపోవడం వెనుక కారణాలను ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. హోంమంత్రి, ఇతర మంత్రులు ఈ ఘటనపై స్పందించకుండా మౌనం పాటించడం కూడా అనుమానాలకు తావిస్తోందన్నారు.

### సీబీఐ దర్యాప్తే పరిష్కారమన్న డిమాండ్

ఈ కేసులో సీఐతో పాటు సంబంధిత ఉన్నతాధికారుల పాత్రపైనా విచారణ జరగాలని అమర్‌నాథ్ కోరారు. విజయవాడ పోలీస్ కమిషనర్, డీజీపీ పాత్రను కూడా పరిశీలించాలని అన్నారు. కేసులో పూర్తి వాస్తవాలు బయటకు రావాలంటే స్వతంత్ర సంస్థతో దర్యాప్తు తప్పనిసరి అని స్పష్టం చేశారు.

# ఓటు బ్యాంకుగా కాపులు!?

### వైసీపీపై సోము వీర్రాజు విమర్శలు



రాష్ట్రంలో కాపు సామాజికవర్గానికి సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని బీజేపీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్రంగా విమర్శించారు. కాపు సామాజికవర్గాన్ని వైసీపీ కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తు చేసుకుంటోందని ఆరోపించారు. రాజకీయ అవసరాల కోసం మాత్రమే ఆ వర్గాన్ని వినియోగించుకోవడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సముచిత గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందని అన్నారు.


### టీడీపీ గౌరవం ఇస్తోందన్న వ్యాఖ్య

కాపు సామాజికవర్గానికి తెలుగుదేశం పార్టీ తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తోందని సోము వీర్రాజు అన్నారు. కీలక పదవులు అప్పగిస్తూ నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా వైసీపీ మాత్రం కాపులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందని విమర్శించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కాపు సామాజికవర్గానికి జరిగిన అన్యాయం ప్రజలకు బాగా తెలుసని సోము వీర్రాజు అన్నారు. గత ఐదేళ్లలో ఆ వర్గానికి తగిన ప్రాధాన్యం దక్కలేదని ఆరోపించారు. రాజకీయంగా ఎదిగే అవకాశాలు కూడా పరిమితంగానే ఉన్నాయని పేర్కొన్నారు. కాపు వర్గానికి ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు.

### కాపు నేతలకు సోము వీర్రాజు సూచన

వైసీపీలో కొనసాగుతున్న కాపు నాయకులకు వాస్తవ పరిస్థితులు తెలిసినా మౌనంగా ఉండటం ఆశ్చర్యంగా ఉందని సోము వీర్రాజు వ్యాఖ్యానించారు. కాపు సామాజికవర్గ ప్రయోజనాల విషయంలో వారు స్పష్టమైన వైఖరి తీసుకోవాలని సూచించారు. ప్రతి చిన్న రాజకీయ అంశంలో కాపులను అస్త్రంగా ఉపయోగించే ధోరణిని వైసీపీ విడనాడాలని హితవు పలికారు. కులాల పేరుతో రాజకీయాలు చేయడం కంటే అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం అన్ని పార్టీల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

# వెనెజువెలాను వణికించిన భూకంపాలు




## భారీ ప్రాణనష్టంపై ఆందోళన

- రెండు భూకంపాలతో విధ్వంసం
- అత్యవసర పరిస్థితి ప్రకటింపు
- రాజధానిలో భారీ విధ్వంసం

వెనెజువెలాను వరుసగా సంభవించిన రెండు భారీ భూకంపాలు తీవ్రంగా కుదిపేశాయి. ఈ ప్రకృతి విపత్తు ధాటికి రాజధాని కారకాస్‌లో పలు బహుళ అంతస్తుల భవనాలు కూలిపోయాయి. అనేక ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద పెద్ద సంఖ్యలో ప్రజలు చిక్కుకుపోయి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. సహాయక బృందాలు శిథిలాలను తొలగిస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

**• భారీ ప్రాణనష్టంపై హెచ్చరిక**

భూకంపం తీవ్రతను పరిశీలించిన శాస్త్రవేత్తలు పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రధాన భూకంపాల తర్వాత వరుసగా 20 వరకు ప్రకంపనలు నమోదయ్యాయని వెల్లడించారు. మరిన్ని ప్రకంపనలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాణనష్టం భారీగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మృతుల సంఖ్య 10 వేల నుంచి లక్ష వరకు చేరే అవకాశం ఉందని అమెరికా జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అయితే అధికారిక మరణాల సంఖ్యను వెనెజువెలా ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు.

**• జాతీయ సెలవుతో మరింత ఆందోళన**

జూన్ 24న వెనెజువెలాలో జాతీయ సెలవు దినం కావడంతో ఎక్కువ మంది ప్రజలు తమ ఇళ్లలోనే ఉన్నారు. బుధవారం సాయంత్రం తొలి భూకంపం సంభవించగానే ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. సెలవు రోజు కావడం వల్ల ఇళ్లలో ఎక్కువ మంది ఉండటంతో ప్రాణనష్టం పెరిగి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ అంశం సహాయక చర్యలకు కూడా సవాలుగా మారింది.

**• ప్రజలకు ప్రభుత్వ హెచ్చరిక**

భూకంప ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రభుత్వం సూచించింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా గ్యాస్ సరఫరాను నిలిపివేసింది. దెబ్బతిన్న భవనాల్లోకి ఎవరూ వెళ్లవద్దని హెచ్చరించింది. తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ కూడా పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొంటూ ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

**• విమానాశ్రయం మూసివేత.. పాఠశాలలకు సెలవు**

భూకంప ప్రభావంతో మెక్వెషియా అంతర్జాతీయ విమానాశ్రయం దెబ్బతినడంతో అధికారులు దానిని తాత్కాలికంగా మూసివేశారు. పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. రాజధానితో పాటు ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలను కూడా మూసివేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయడానికి దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసింది.



## కుదిపేసిన జంట భూకంపాలు

- భూగోళంపై మృత్యు తాండవం
- సెలవు రోజే తీవ్ర విధ్వంసం, భారీ విషాదం

వెనెజువెలాను వరుసగా సంభవించిన రెండు భారీ భూకంపాలు అతలాకుతలం చేశాయి. జూన్ 24 జాతీయ సెలవు దినం కావడంతో ఎక్కువ మంది ప్రజలు తమ ఇళ్లలోనే ఉన్న సమయంలో ఈ విపత్తు సంభవించింది. బుధవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ఒక్కసారిగా భూమి బలంగా కంపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసేలోపే పలు భవనాలు కుప్పకూలాయి. సెలవు రోజు కావడంతో ఇళ్లలో ప్రజల సంఖ్య ఎక్కువగా ఉండటమే ప్రాణనష్టం పెరిగే అవకాశానికి ప్రధాన కారణమని అధికారులు భావిస్తున్నారు.

**• ప్రాణనష్టంపై తీవ్ర ఆందోళన**

భూకంపం ధాటికి రాజధాని కారకాస్‌లో అనేక బహుళ అంతస్తుల భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద వేలాది మంది చిక్కుకుపోయి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. గాయపడిన వారి సంఖ్య నిరంతరం పెరుగుతోంది. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మృతుల సంఖ్య 10 వేల నుంచి లక్ష వరకు ఉండే అవకాశం ఉందని యూఎస్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అయితే అధికారిక మరణాల సంఖ్యను వెనెజువెలా ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు.

**• ఇళ్లను ఖాళీ చేయాలని సూచన**

రెండు ప్రధాన భూకంపాల తర్వాత మరో 20 వరకు ఉప ప్రకంపనలు నమోదయ్యాయి. దీంతో దెబ్బతిన్న భవనాలు ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని ప్రభుత్వం సూచించింది. ప్రమాదాలను నివారించే చర్యల్లో భాగంగా గ్యాస్ సరఫరాను నిలిపివేసింది. సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి.

**• అత్యవసర పరిస్థితి ప్రకటింపు**

భూకంప ప్రభావంతో మెక్వెషియా అంతర్జాతీయ విమానాశ్రయం తీవ్రంగా దెబ్బతింది. దీంతో విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేస్తూ అన్ని విమాన సర్వీసులను నిలిపివేశారు. ప్రభావిత ప్రాంతాల్లోని పాఠశాలలు, విద్యాసంస్థలను కూడా మూసివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి అమల్లో ఉంటుందని తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రకటించారు. ప్రజలు అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

## విపత్తు వేళ వెల్లివిరిసిన మానవత్వం

- వెనిజులాకు అండగా ప్రపంచ దేశాలు
- మోదీ ఆపన్నహస్తం, భరోసా ఇచ్చిన ప్రధాని

వెనిజులాలో సంభవించిన జంట భూకంపాలు దేశాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టాయి. రాజధాని కరాకస్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో అనేక భవనాలు కూలిపోవడంతో భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం పలువురు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు. మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ దుర్ఘటనతో వెనెజువెలా ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

**• భారత్ నుంచి సంఘీభావం**


విపత్తుపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో వెనెజువెలా ప్రజలకు భారత్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అవసరమైతే సహాయక చర్యలకు కావాల్సిన మానవతా సహాయం, వైద్య సామగ్రి, ఇతర అత్యవసర సదుపాయాలు అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

**• అమెరికా సహాయక చర్యలు**

వెనెజువెలా ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అమెరికా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అమెరికా విదేశాంగ శాఖ కూడా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది.

**• ప్రపంచ దేశాల సంఘీభావం**

భారీ ప్రకృతి విపత్తు తర్వాత వెనెజువెలాకు పలు దేశాలు మద్దతు ప్రకటించాయి. అంతర్జాతీయ సంస్థలు, సహాయక బృందాలు కూడా రంగంలోకి దిగుతూ బాధితులకు అండగా నిలుస్తున్నాయి. ఆహారం, మందులు, అత్యవసర సామగ్రి సరఫరాకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రపంచ దేశాల సహకారంతో సహాయక చర్యలు మరింత వేగంగా సాగుతున్నాయి. ఈ సంక్షోభం నుంచి వెనెజువెలా త్వరగా కోలుకోవాలని ప్రపంచ దేశాలు ఆకాంక్షిస్తున్నాయి.









## స్మార్ట్‌ఫోన్లతో అప్రమత్తం

- భూకంపానికి ముందే అలర్ట్
- విలయానికి ముందే హెచ్చరించిన గూగుల్
- వేలాది మందికి ప్రాణాలను కాపాడిన టెక్నాలజీ

వెనెజువెలాలో సంభవించిన భారీ భూకంపాల సమయంలో గూగుల్ అందించిన ముందస్తు హెచ్చరిక వ్యవస్థ వేలాది మందికి కీలకంగా ఉపయోగపడింది. భూకంప ప్రకంపనలు పూర్తిస్థాయిలో తాకే కొద్ది క్షణాల ముందే అనేక ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్లలో హెచ్చరిక సందేశాలు కనిపించాయి. ఈ అలర్ట్‌లు రావడంతో చాలా మంది వెంటనే ఇళ్ల నుంచి బయటకు రావడానికి అవకాశం లభించింది. స్థానికులు తమ ఫోన్లలో వచ్చిన హెచ్చరికల స్క్రీన్‌షాట్లను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడంతో ఈ వ్యవస్థ మరోసారి చర్చనీయాంశమైంది.

**• యాక్సిలరోమీటర్ సెన్సార్ ఎలా పనిచేస్తుంది?**

ఆండ్రాయిడ్ ఫోన్లలో ఉండే యాక్సిలరోమీటర్ సెన్సార్ ఈ వ్యవస్థకు ప్రధాన బలం. సాధారణంగా ఫోన్‌ను తిప్పినప్పుడు స్క్రీన్ దిశను మార్చేందుకు ఉపయోగించే ఈ సెన్సార్ భూమిలో వచ్చే అతి స్వల్ప కంపనాలను కూడా గుర్తించగలదు. ఒకే ప్రాంతంలో ఉన్న అనేక ఫోన్ల నుంచి వచ్చిన సంకేతాలను గూగుల్ సర్వర్లు విశ్లేషిస్తాయి. భూకంపం సంభవించే అవకాశం ఉందని నిర్ధారణకు వచ్చిన వెంటనే ప్రమాద ప్రాంతాల్లోని వినియోగదారులకు హెచ్చరికలు పంపిస్తాయి.

**• వినాశకర తరంగాలకు ముందే అలర్ట్**

భూకంప సమయంలో మొదట వచ్చే ప్రైమరీ తరంగాలు వేగంగా ప్రయాణించినా వాటి ప్రభావం తక్కువగా ఉంటుంది. ఆ తర్వాత వచ్చే సెకండరీ తరంగాల వల్లే భవనాలు కూలిపోవడం, భారీ నష్టం జరగడం జరుగుతుంది. గూగుల్ వ్యవస్థ ఈ ప్రైమరీ తరంగాలను గుర్తించి, సెకండరీ తరంగాలు చేరుకునేలోపు ప్రజలకు హెచ్చరిక పంపుతుంది. కొన్ని సెకన్ల సమయం మాత్రమే దొరికినా ప్రాణాలను కాపాడుకోవడానికి అది ఎంతో విలువైన అవకాశంగా మారుతుంది.

**• రెండు రకాల భూకంప హెచ్చరికలు**

భూకంప తీవ్రతను బట్టి గూగుల్ రెండు రకాల అలర్ట్‌లను అందిస్తుంది. స్వల్ప ప్రమాదం ఉన్నప్పుడు "Be Aware Alert", తీవ్ర ప్రమాదం ఉన్నప్పుడు "Take Action Alert" సందేశం ఫోన్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. అలర్ట్‌తో పాటు భద్రతా సూచనలు కూడా అందుతాయి. ప్రమాద ప్రాంతం వివరాలు,




## ఒకే రోజు వరుస ప్రకంపనలు

**భూకంపాలతో ప్రపంచవ్యాప్త ఆందోళన**

**సంచలన విషయాలు వెల్లడించిన శాస్త్రవేత్తలు**

ప్రపంచంలోని పలు దేశాల్లో ఒకే రోజు వరుసగా భూకంపాలు సంభవించడం ఆందోళనకు దారితీసింది. వెనెజువెలాలో భారీ భూకంపాలు తీవ్ర విధ్వంసం సృష్టించగా, అమెరికాలోని కాలిఫోర్నియా, జపాన్, భారతదేశంలోని జమ్మూకశ్మీర్ పుల్వామా ప్రాంతాల్లో కూడా భూమి కంపించింది. వేర్వేరు ఖండాల్లో దాదాపు ఒకే సమయంలో ప్రకంపనలు నమోదుకావడంతో ప్రపంచవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈ ఘటనల మధ్య ఏదైనా సంబంధం ఉందా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**• ప్రత్యక్ష సంబంధం లేదంటున్న నిపుణులు**

భూకంప శాస్త్రవేత్తలు మాత్రం ఈ సంఘటనల మధ్య ప్రత్యక్ష సంబంధం లేదని స్పష్టం చేస్తున్నారు. ప్రతి భూకంపం వేర్వేరు భూగర్భ ఫలకాల సరిహద్దుల్లో, స్థానిక భౌగోళిక పరిస్థితుల కారణంగా సంభవించిందని వివరించారు. ఒక ప్రాంతంలో వచ్చిన భూకంపం వేల కిలోమీటర్ల దూరంలోని మరో ప్రాంతంలో భూకంపాన్ని నేరుగా ప్రభావితం చేసే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తెలిపారు. భూగర్భంలో సంవత్సరాలుగా పేరుకుపోయిన ఒత్తిడి విడుదల కావడం వల్లే ఈ ప్రకంపనలు సంభవిస్తాయని వివరించారు.

**• డబ్లెట్ భూకంపాల ప్రత్యేకత**

చాలా తక్కువ వ్యవధిలో ఒకే ప్రాంతంలో దాదాపు సమాన తీవ్రతతో రెండు భూకంపాలు సంభవిస్తే వాటిని "ఎర్త్‌క్వేక్ డబ్లెట్"గా పిలుస్తారు. సాధారణంగా ప్రధాన భూకంపం తర్వాత వచ్చే ఉప ప్రకంపనలు తక్కువ తీవ్రతతో ఉంటాయి. కానీ డబ్లెట్ భూకంపాల్లో రెండో ప్రకంపన కూడా మొదటిదానితో సమానంగా శక్తివంతంగా ఉంటుంది. వెనెజువెలాలో కొన్ని సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలను శాస్త్రవేత్తలు ఇదే కోవలోకి చేర్చారు.

**• చరిత్రలో నమోదైన భూకంపాలు**

వెనెజువెలాలో గతంలో కూడా భారీ భూకంపాలు నమోదయ్యాయి. 1900లో 7.7 తీవ్రతతో ఒక పెద్ద భూకంపం సంభవించగా, 2018లో 7.3 తీవ్రతతో మరోసారి భూమి కంపించింది. అయితే తాజా విపత్తు గత ఘటనలతో పోలిస్తే ఎక్కువ నష్టం మిగిల్చినట్లు అధికారులు భావిస్తున్నారు. భూగర్భ ఫలకాలు నిరంతరం కదులుతుండటమే ఇలాంటి ప్రకృతి విపత్తులకు ప్రధాన కారణమని పరిశోధకులు చెబుతున్నారు. అందుకే భూకంపాలపై ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, విపత్తు నిర్వహణ చర్యలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# 2027 ప్రపంచకప్‌కు టీమిండియా బ్లూప్రింట్?



వన్డే ప్రపంచకప్-2027ను లక్ష్యంగా చేసుకుని భారత జట్టు ఇప్పటి నుంచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టును పరిశీలిస్తే భవిష్యత్ ప్రపంచకప్‌కు కోర్ టీమ్‌ను ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్లు దాదాపు ఖరారు చేసినట్లు క్రికెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, గుర్నూర్ బ్రార్ ఉండే అవకాశాలు ఉన్నట్లు అంచనాలు వ్యక్తమవుతున్నాయి. హార్దిక్ పూర్తిగా ఫిట్‌గా లేకపోతే తెలుగు ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి బ్యాకప్‌గా రేసులో ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే బీసీసీఐ ఇప్పటివరకు ప్రపంచకప్ జట్టుపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ప్రస్తుతం ఇవన్నీ క్రికెట్ విశ్లేషణల ఆధారంగా వినిపిస్తున్న అంచనాలు మాత్రమే.

## 2027 ప్రపంచకప్‌లో రో-కో ఉండాలి: అశ్విన్



భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ వన్డే ప్రపంచకప్2027లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తప్పకుండా ఆడాలని అభిప్రాయపడ్డాడు. ఈ ఇద్దరి భవిష్యత్తుపై వస్తున్న పుకార్లను ఆయన ఖండించాడు. కొందరు ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని విమర్శించాడు. బీసీసీఐ సెలక్టర్లు ఇప్పుడే స్పష్టమైన నిర్ణయం తీసుకుంటే రోహిత్, కోహ్లీ పూర్తి ఆత్మవిశ్వాసంతో ప్రపంచకప్‌కు సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని సూచించాడు. నిర్ణయాన్ని వాయిదా వేస్తే అనవసర గందరగోళం నెలకొంటుందని హెచ్చరించాడు. టెస్టు, టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ ప్రస్తుతం వన్డేలకే పరిమితమయ్యారు. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌లో ఈ ఇద్దరూ ఆడే అవకాశం ఉంది. 2027 ప్రపంచకప్‌లో వారి అనుభవం భారత జట్టుకు ఎంతో ఉపయోగపడుతుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు.



## ఆకాశ్ దీప్ పెళ్లి..
# ధోనీ, కోహ్లీపై ఫన్నీ కామెంట్

భారత పేస్ బౌలర్ ఆకాశ్ దీప్ ఇటీవల వారణాసిలో అక్షితా రాజ్‌ను అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నాడు. పెళ్లి ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకోగా అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఓ అతిథి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీని ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించగా, ఆకాశ్ దీప్ సరదాగా స్పందించాడు. "వాళ్లు వారణాసికి వచ్చి ఉంటే పెళ్లి ప్రశాంతంగా జరిగేదా?" అంటూ చమత్కరించాడు. స్టార్ క్రికెటర్లు వస్తే అభిమానుల రద్దీతో వేడుకకు అంతరాయం కలిగేదనే అర్థంలో ఆయన చెప్పిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రస్తుతం వెన్ను గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉన్న ఆకాశ్ దీప్ కోలుకునే ప్రయత్నంలో ఉన్నాడు. ఐపీఎల్ 2026సీజన్‌కు కూడా దూరమైన ఈ పేసర్ ఇప్పటివరకు 10 టెస్టుల్లో 28 వికెట్లు పడగొట్టి తన ప్రతిభ చాటుకున్నాడు. ప్రస్తుతం వివాహ వేడుకల ఆనందంలో మునిగిపోయిన ఆకాశ్ దీప్‌కు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## సన్‌రైజర్స్‌లోకి నూర్ అహ్మద్?

• వైరల్ అవుతున్న ట్రేడ్ ప్రచారం




ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే ఆటగాళ్ల ట్రేడ్ వార్తలు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ స్పిన్నర్ నూర్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి తీసుకురానున్నారంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బలమైన స్పిన్ దళాన్ని సిద్ధం చేసుకోవాలని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం భావిస్తున్నట్లు పోస్టులు వైరల్ అవుతున్నాయి. అదే సమయంలో సన్‌రైజర్స్‌కు చెందిన కొందరు ఆటగాళ్లపై సీఎస్కే కూడా ఆసక్తి చూపుతోందని ప్రచారం సాగుతోంది. అయితే ఈ వార్తలకు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు. ఇవన్నీ సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు మాత్రమే. ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ 2025 నుంచి సీఎస్కే తరఫున ఆడుతున్నాడు. 2025 సీజన్‌లో 24 వికెట్లు తీసి అద్భుత ప్రదర్శన చేశాడు. 2026లో 13 వికెట్లు సాధించాడు. ప్రస్తుతం ట్రేడ్‌పై స్పష్టత లేకపోయినా, ఈ ప్రచారం ఐపీఎల్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.





# సందీప్ కిషన్ సూపర్ సుబ్బు

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త వెబ్ సిరీస్ 'సూపర్ సుబ్బు'. నెట్‌ఫ్లిక్స్ సంస్థ అందిస్తున్న మొట్టమొదటి ఒరిజినల్ తెలుగు సిరీస్ ఇదే కావడం విశేషం. తాజాగా ఈ సిరీస్ అఫీషియల్ ట్రైలర్‌ను నెట్‌ఫ్లిక్స్ ఇండియా విడుదల చేసింది. 'డీజే టిల్లు' ఫేమ్ డైరెక్టర్ మల్లిక్ రామ్ ఈ కామెడీ డ్రామా సిరీస్‌ను తెరకెక్కించారు. బాలీవుడ్ 'లిటిల్ థింగ్స్' ఫేమ్ మిథిలా పాల్కర్ ఈ సిరీస్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఒక అమాయక యువకుడు, అత్యంత సంప్రదాయ గ్రామం, అసాధ్యమైన ఓ ఉద్యోగం అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌తో ఈ సిరీస్ వస్తోంది. సుబ్రమణ్యం చిలుకూరి రావు అలియాస్ సుబ్బు అనే ఒక అమాయక ఫ్లలెటూరి యువకుడికి ఎవరూ వెళ్లడానికి ఇష్టపడని 'మాకీపూర' అనే వింత ఊరికి పోస్టింగ్ వస్తుంది. తన తండ్రి కుకటేశ్వరరావు ముందు పరువు నిలబెట్టుకోవాలని ఆ ఊరిలో అడుగుపెట్టిన సుబ్బుకి అక్కడ ఊహించని షాక్ తగులుతుంది. దేశంలోనే అత్యధిక సంతానోత్పత్తి రేటు ఉండి, జనాభా నియంత్రణ లేని ఆ ఊరి జనాలకి మనోడు సెక్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా పాఠాలు చెప్పాల్సి వస్తుంది. ఒకవైపు జాబ్ టెన్షన్స్, లవ్ ప్రాబ్లమ్స్, ఇంకోవైపు ఊరి జనాల అపార్థాల మధ్య సుబ్బు పడే ఇబ్బందులు, క్రియేట్ చేసే కామెడీతో ఈ ట్రైలర్ నవ్వులు పూయించింది. మిథిలా పాల్కర్ ఒక క్రేజీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా, నటి అవ్వాలని కలలుకనే పాత్రలో కనిపించనుంది. వీరితో పాటు కామెడీ కింగ్ బ్రహ్మానందం, వర్సటైల్ యాక్టర్ మురళీ శర్మ, గెటప్ శ్రీను, జీవన్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక, భరత్ లక్ష్మీపతి ఈ సిరీస్‌ను నిర్మించారు. మల్లిక్ రామ్, రమేష్ ఎలిగేటి, శివాని ధోబాల్ సంయుక్తంగా దీనికి కథను అందించారు. ఈ అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ వెబ్ సిరీస్ జులై 2 నుంచి నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.




# మామ సినిమాకు అల్లుడు క్లాప్

## బాలకృష్ణ 112వ చిత్రానికి లోకేశ్ కెమెరా ఆన్



రాజధాని అమరావతిలో నందమూరి నటసింహం బాలకృష్ణ 112వ చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. సినిమా ప్రారంభోత్సవ వేడుకలకు మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరై.. క్లాప్ కొట్టి, కెమెరా స్విచఆన్ చేశారు. ఈ సందర్భంగా హీరో బాలకృష్ణ మాట్లాడుతూ.. సినిమా ఓపెనింగ్ కోసం వచ్చిన మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా మొదటి షాట్‌ను డైరెక్ట్ చేసిన నందమూరి తేజస్వినికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సినిమాకి క్లాప్ కొట్టి 20 సంవత్సరాలు అయ్యిందన్నారు. ఏపీలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. పర్యాటక రంగం, సినీ పరిశ్రమ రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని బాలయ్య తెలిపారు. సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. సినిమాతో పాటు థియేటర్ ఎకనామిని ప్రోత్సహిస్తామన్నారు. ఎఐ టెక్నాలజీతో సినిమా పరిశ్రమను మరింత ఉన్నతికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సినిమాలు అమరావతి నుంచే ప్రారంభం కావాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సినీ పరిశ్రమకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. త్వరలో సినీ పరిశ్రమకు చెందిన స్టూడియో కూడా రావాలని కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు బాలయ్య బాబు కోసం ఒక సినిమా రాశానని దర్శకుడు కొరటాల శివ అన్నారు. రైటర్‌గా కూడా ఒక సినిమా రాసినట్లు చెప్పారు. ఇప్పుడు బాలయ్య బాబుకు దర్శకత్వం వహించడం తన అదృష్టమని శివ చెప్పుకొచ్చారు.




## వెండితెరపైకి వస్తోన్న మిర్జాపూర్

అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర' ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

# ఓజి 2 సీక్వెల్‌కు రెడీ

సోషల్ మీడియాలో స్పెషల్ వీడియో విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఓజీ 2' రానున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా, తాజాగా ఆ సినిమా పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం గురువారం ఒక స్పెషల్ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది.ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'గంభీర కథ సిద్ధమవుతోంది. తుపాను రావడానికి ముందు నిశ్శబ్దం ఉంటుంది' అనే పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో ఈ అప్‌డేట్ ఇచ్చారు. విడుదలైన వీడియోలో డైరెక్టర్ సుజీత్‌తో కలిసి పవన్ కళ్యాణ్ స్క్రిప్ట్ గురించి చర్చిస్తున్న విజువల్స్ ఉన్నాయి. చివర్లో పవన్ కళ్యాణ్ 'నేను రెడీ' అని చెప్పడం నెటిజన్లను, మెగా అభిమానులను విపరీతంగా ఆకర్షిస్తోంది. దీంతో 'ఓజీ 2' షూటింగ్ త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుందని స్పష్టమవుతోంది. మొదటి భాగానికి సంగీత దర్శకుడిగా పని చేసిన థమన్ ఎస్ ఈ సీక్వెల్‌కు కూడా మ్యూజిక్ అందించనున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఇప్పటికే పీక్స్‌లో ఉన్నాయి. 'ఓజీ' మొదటి భాగంలో చూపించిన పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ వరల్డ్‌ను ఈ సీక్వెల్‌లో మరింత పెద్ద స్థాయిలో, కొత్త కోణంలో చూపించనున్నారని టాక్. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్, 'ఓజీ 2' కోసం డేట్స్ కేటాయించడంతో అభిమానుల్లో ఫుల్ జోష్ నెలకొంది.






This newspaper is Owned and Published by KANTIPUDI RAVENDRA from H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARA SWAMY TEMPLE KPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500072. Editor: KANTIPUDI RAVENDRA, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-22/1, ROAD NO. 14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500076. PRGI REGD No.: TGTEL/26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.com